అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :240 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 06 - మార్చి - 2026

# మార్చి 17న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**ఈ నెల 19న ఉగాది పర్వదినం**

**ఉగాదిని పురస్కరించుకుని ఈ నెల 17న ఆలయ శుద్ధి కార్యక్రమం**

**17న బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలు రద్దు**

తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో త్వరలో జరగబోయే 'ఉగాది ఆస్థానం' వేడుకలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 19న తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని నిర్వహించే ఈ ప్రత్యేక పర్వదినం కోసం ఆలయాన్ని శుద్ధి చేసేందుకు మార్చి 17న (మంగళవారం) 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు వైకుంఠ ఏకాదశి వంటి ప్రధాన పండుగలకు మిగతా..2లో

# ముగిసిన రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ



**కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు.**

హైదరాబాద్, మార్చి 05: కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో భానుడి భగభగ...
## ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



2

- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## గోదావరి పుష్కరాల కోసం
# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ



- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. మిగతా..2లో

## విధ్వంసం చేయకుండానే
## మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

- బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్
- ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్
- సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్



హైదరాబాద్ : విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. మిగతా..2లో

## భారత్ పొరుగుదేశాలకు
## పశ్చిమాసియా ఉద్రిక్తతలు



2

- శ్రీలంకలో జరిగిన యుద్ధ నౌక దాడిపై స్పందించిన రాహుల్ గాంధీ
- భారత్ పొరుగునే ఇరాన్ నౌకను ముంచేసినా మోదీ మాట్లాడరా?

ఢిల్లీ : పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు.

## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం
# నీతీశ్ కుమార్ నామినేషన్

- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నీతీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఢిల్లీ : బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్ డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహా, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. త్వరలో బిహార్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్‌లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, మిగతా..2లో

## సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
# యుద్ధాలకు ముగింపు పలకాలి



- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.

**పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!**

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా మిగతా..2లో

## వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులిచ్చేందుకు
## తగిన సమయం రావాలి



2

- అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో సభాపతి అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్
- ప్రజా సమస్యల పరిష్కారానికే ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంటారు
- అలాంటి వేదికైన అసెంబ్లీకి గైర్హాజరు సబబు కాదని వెల్లడి

అమరావతి : అసెంబ్లీలో అందరూ ఉంటేనే మసాలా ఉంటుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

## అలిపిరి నుంచి కాలినడకన
# తిరుమల బయలుదేరిన కవిత

- హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కవిత
- అక్కడి నుంచి అలిపిరి చేరుకుని నడక మార్గంలో తిరుమలకు బయలుదేరిన కవిత
- శ్రీవారికి మొక్కు తీర్చుకుంటున్నట్లు కవిత వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాలి నడకన తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. అలిపిరి నుంచి నడక మార్గంలో తిరుమల కొండ పైకి బయలుదేరారు. నడక మార్గంలో ఆమెను చూసిన కొంతమంది ఆప్యాయంగా పలకరించారు. హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కవిత, అక్కడి నుంచి అలిపిరికి చేరుకున్నారు. అలిపిరిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ మద్యం పాలసీ కేసులో చేయని తప్పుకు తాను నాలుగేళ్లు మానసిక వేదన అనుభవించానని అన్నారు. దేవుడి దయ వల్ల న్యాయస్థానం ఈ కేసును పూర్తిగా కొట్టివేసిందని హర్షం వ్యక్తం చేశారు. కేసు నుంచి విముక్తి లభిస్తే కాలి నడకన తిరుమల వస్తానని శ్రీవారికి మొక్కుకున్నానని, తన మొక్కు చెల్లించుకోవడం కోసం ఇవాళ తిరుపతికి వచ్చానని అన్నారు.

## వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం
## ఆవేదన కలిగిస్తోంది'

**ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్**

- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



2లో

అమరావతి : రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు,

## మొదటి పేజి తరువాయి

### వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు. రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది' - ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్ వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్ ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్ లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం. '

**పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి**

వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

### మార్చి 17న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

ముందు వచ్చే మంగళవారాల్లో ఈ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం టీటీడీలో అనాదిగా వస్తున్న ఆచారం. ఈ నేపథ్యంలో మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలను టీటీడీ రద్దు చేసింది. దీని కారణంగా మార్చి 16న ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఉగాది పర్వదినం సందర్భంగా కూడా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సాధారణ వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. కావున మార్చి 18న సిఫార్సు లేఖలు సమర్పించే అవకాశం ఉండదు.

### వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులిచ్చేందుకు
## తగిన సమయం రావాలి

వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కోసమే ఎమ్మెల్యేలుగా ఎన్నుకోబడతారని అలాంటిది ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన అసెంబ్లీకి గైర్హాజరు సబబు కాదని తెలిపారు. అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియాతో స్పీకర్ అయ్యన్న చిట్ చాట్ నిర్వహించారు. వైఎస్సార్సీపీలో జగన్ మినహా ఎమ్మెల్యేలు అంతా జీతాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులు ఇవ్వాలంటే అందుకు తగ్గ సమయం రావాలని తెలిపారు. అనర్హత వేటు అంశం ఆంధ్రప్రదేశ్ లో సక్సెస్ అయితే దేశమంతా సక్సెస్ అవుతుందని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే హాజరుగా పరిగణించాలనే నిబంధన ఎక్కడ ఉందో నెంబర్-1 స్టూడెంట్ అనే చెప్పుకునే వారు చూపించాలని నిలదీశారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే అది హాజరుగా పరిగణించబడదని అన్నారు. అడ్డగోలు వాదనలు చేసే వారిని ఏమనాలని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రిగా దక్కాల్సిన అన్ని గౌరవ మర్యాదలు జగన్ కు లభిస్తున్నాయని స్పష్టం చేశారు. జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలందరితో సరదాగా ఉండేవారని తెలిపారు. విశాఖలో రామానాయుడు స్టూడియో ప్రారంభానికి సీఎంగా వచ్చిన వైఎస్సార్ ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన తనను స్టేజీపైకి ఆహ్వానించారని గుర్తు చేసారు. ప్రోటోకాల్ పాటించలేదని అక్కడే కలెక్టర్ ను మందలించారని స్పీకర్ తెలిపారు. అప్పట్లో ప్రజా సమస్యలపై అధికార-ప్రతిపక్ష సభ్యులు సభలో పోరాడినా, బయట స్నేహంగా ఉండేవారని కానీ రాను రాను ఆ సంస్కృతి పోయి విరోధుల్లా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి అంటే పెద్దల సభగా పెద్ద ఆలోచనలు ఉన్నవారితో ఉండేది కానీ పెద్ద ఆలోచనలు లేని వారు ఆ సభలో ఉంటే ఎలా ఉంటుందో ఇప్పుడు చూస్తున్నామని అన్నారు. చెట్లను కొట్టేయడం ఆవేదన కల్గిస్తోంది: రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ 100 ఏళ్లు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కల్గిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రోడ్డుపై కొట్టేసిన చెట్లను తిరిగి నాటేలా ఒక పాలసీని రూపొందిస్తామని చెప్పారు.

### తెలంగాణలో భానుడి భగభగ...
### ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

### గోదావరి పుష్కరాల కోసం
### తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### విధ్వంసం చేయకుండానే
### మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు.

### ముగిసిన రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ




దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. దీంతో వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు

# ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే రూ.25 వేలు

**మొదటి పేజి తరువాయి**

మాతృత్వ, శక్తి, నైపుణ్య, క్షేమ, సంజీవని అనే 5 అంశాలు తీసుకున్నామని అలానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు 75 శాతం నుంచి 50 శాతానికి తగ్గించాలని చెప్పారు. 90 లక్షల మంది జంటల్లో 11 లక్షల మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్యతో ఉన్నారని, 11 లక్షల మంది సంతాన సాఫల్యానికి ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని చెప్పారు. ఆరోగ్య సంరక్షణపై శిక్షణ: టీనేజ్ ప్రెగ్నెన్సీ 8.80 శాతం ఉందని దీన్ని 3 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. పనిచేసే మహిళల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్, పిల్లలకు బేబీ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ఇంక భార్య మూడో కాన్పు ఉంటే భర్తకు 2 నెలలు సెలవు ఇస్తామని వెల్లడించారు. మహిళతో పాటు భర్త కూడా పిల్లల సంరక్షణ బాధ్యతలు చూడాలని చెప్పారు. 60 ఏళ్లు దాటిన వారు కూడా పని చేసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. రిటైర్ కాబోయే 50 వేల మంది ఉద్యోగులను గుర్తించి ఆరోగ్య సంరక్షణపై శిక్షణ ఇస్తామని తద్వారా వారు రిటైరైన తర్వాత కూడా ఏదైనా పని చేసి సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. చైల్డ్ కేర్ విభాగాన్ని విస్తరిస్తున్నామని 10 వేల మంది సర్టిఫైడ్ కేర్ టేకర్స్‌ని సిద్ధం చేస్తామని సీఎం వెల్లడించారు. ఇప్పటి వరకూ కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చామని ఇకనుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇప్పుడు డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నామని, నెల రోజుల పాటు చర్చ తర్వాత తుదిరూపు ఇస్తామని వివరించారు. సంతానోత్పత్తి రేటు 2.1 ఉంటే సుస్థిర ప్రగతి ఉంటుందని అలానే దీనికంటే ఎక్కువగా ఉంటే జనాభా కొంత పెరుగుతుందని తెలిపారు. జపాన్‌లో 1.2, సౌత్ కొరియాలో 0.7 టీఎఫ్ఆర్ మాత్రమే ఉందని దీనివల్ల జనాభా తగ్గి మానవ వనరులు తగ్గిపోతాయని వెల్లడించారు. 1997లో ఏపీ పాపులేషన్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. మన వద్ద 1992లో టీఎఫ్ఆర్ 3 ఉండగా ఇప్పుడు 1.5కు వచ్చిందని తమిళనాడులో 1.4 శాతం, కేరళలో 1.6, బిహార్‌లో 3 శాతం ఉందని తెలిపారు. "మనం జోక్యం చేసుకోకుంటే టీఎఫ్ఆర్ వేగంగా తగ్గుతుంది. ఏడాదికి 6.70లక్షల మంది పిల్లలు ఏపీలో పుడుతున్నారు. 57 శాతం మంది ఒక్కరితో ఆపివేస్తున్నారు. 32శాతం మంది ఇద్దరిని కంటున్నారు. 9 శాతం మాత్రమే ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటున్నారు. 60 ఏళ్లు దాటిన వారు 10 శాతం ఉన్నారు. 2047కు ఇది 23 శాతానికి చేరుతుంది. మనవద్ద పనిచేసే మహిళలు తక్కువగా ఉన్నారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏడాదికి 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారు. 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంటుంది.



రాష్ట్రంలో 1.5 శాతంగా సంతానోత్పత్తి రేటు ఉంది. దేశంలో కంటే రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంది.

# సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు- యుద్ధాలకు ముగింపు పలకాలి

**మొదటి పేజి తరువాయి**

సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

**సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!**

అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

**గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!**

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన



రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్ లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

**దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

**ఐరాసలో భారత్ తు స్థానం అత్యంత అవసరం!**

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

**వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!**

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే త్రయాథ్లాన్‌ను భారత్‌ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

# రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్

**మొదటి పేజి తరువాయి**

అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్ తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ క్స్ లో రాసుకొచ్చారు. అమిత్ షా హాజరు నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్ ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్ కుమార్ అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్ షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్ చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు. అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్‌డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.

**కాంగ్రెస్ , ఆర్ జేడీ తీవ్ర విమర్శలు**

మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్ జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్‌ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్ ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు. "మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే



నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్‌ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో రాసుకొచ్చారు.

# భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు

**మొదటి పేజి తరువాయి**

ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు. ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన



ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

**'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'**

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

# భారత్ పోర్టులు అమెరికా వాడుతోందంటూ దుష్ప్రచారం- అవాస్తవాలని విదేశాంగ శాఖ స్పష్టం

ఇరాన్‌పై దాడులకు భారత పోర్టులను అమెరికా వాడుతోందని దుష్ప్రచారం- భారత పోర్టులను అమెరికా వాడుతోందని ఆ దేశ ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ వెల్లడి- అవన్నీ అవాస్తవాలను స్పష్టం చేసిన భారత విదేశాంగ శాఖ

ఇరాన్‌పై దాడులు చేయడానికి అమెరికా తమ నౌకాశ్రయాలను వాడుకుంటోందంటూ వస్తున్న వార్తలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికాకు చెందిన వన్ అమెరికా న్యూస్ నెట్‌వర్క్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీటుగా స్పందించింది. ఆ ఇంటర్వ్యూలో డగ్లస్ మాక్‌గ్రెగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయమని, తమ హార్బర్లన్నీ నాశనమయ్యాయని తాము ఇప్పుడు భారత్, భారతీయ నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఇది ఏమాత్రం ఆదర్శప్రాయం కాదని పేర్కొన్నారు.

అవన్నీ అవాస్తవాలను స్పష్టం చేసిన భారత విదేశాంగ శాఖ

మరోవైపు దీనిపై భారత విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ ఖాతా ఎక్స్ వేదికగా స్పందించింది. ఈ వాదనలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన, కల్పిత వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని నెటిజన్లను హెచ్చరించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల పట్ల భారత్ ఇప్పటికే తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచవద్దని, పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని పక్షాలను కోరింది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి జరిగిన వేళ ఈ అసత్య ప్రచారం బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో 86 ఏళ్ల సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులతో దాడులు చేసింది. మంగళవారం రాత్రి హిందూ మహాసముద్రంలో అమెరికా జలాంతర్గామి ప్రయోగించిన టార్పెడో దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయి 80 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లో స్నేహపూర్వక పర్యటనలో భాగంగా విశాఖపట్నం వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా నౌక ఈ దాడికి గురైంది. అయితే, శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ డెనాను ముంచేసినట్లు అమెరికా ఆ తర్వాత ప్రకటించింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా జలాంతర్గామి ఒక ఉపరితల నౌకపై దాడి చేయడం ఇదే తొలిసారి. గల్ఫ్‌లో జరగాల్సిన యుద్ధం శ్రీలంక తీరానికి సమీపంలోకి రావడం భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి ప్రాంతీయ దేశాల భద్రతకు ముప్పు అని, ఈ జాతీయ భద్రతాంశంపై దక్షిణాసియా దేశాలన్నీ కలిసి చర్చించాల్సిన అవసరం ఉందని శ్రీలంక ఎంపీ ఒకరు అభిప్రాయపడ్డారు.

**అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక**

అటు హిందూ మహా సముద్రంలో తమ యుద్ధనౌకను ముంచివేసిన అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక చేసింది. తమ యుద్ధ నౌక ఐరిస్ డెనాపై దాడికి అమెరికా విచారం చెందక తప్పదని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి అన్నారు. ఇరాన్ తీరానికి 2వేల మైళ్ల దూరం ఉన్న సముద్రంలో అమెరికా దారుణానికి ఒడిగట్టిందని ఎక్స్ పోస్టులో ఆరోపించారు. 130మంది నావికులు, భారత నేవీకి చెందిన అతిథులతో ప్రయాణిస్తున్న

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం లోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు వల్లకట్టు మమత సురేష్ గాడిపల్లి తరభాయి ఇంటి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమం లో దేగల నర్సింలు,ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్,దేగల స్వామి , లెక్కల సాయిలు,స్వామి ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్మెన్ దివస్ సందర్భంగా విద్యుత్ కార్మికులకు సన్మానం



**విజేత, చొప్పదండి :** భారత లైన్మెన్ దివస్ సందర్భంగా చొప్పదండి టౌన్- విద్యుత్ సెక్షన్లో విద్యుత్ కార్మికులను సన్మానించారు. ఈరోజు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ సూచనలతో డివిజన్, సెక్షన్ స్థాయిలో ఓఅండ్ం విద్యుత్ కార్మికులను అభినందించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సెక్షన్ ఏఈ చంద్రయ్య సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉద్యోగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ ప్రవీణ్ కుమార్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కె బ్రహ్మానందం , లైన్మెన్ నాగభూషణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల తరపున సిఎండీ, ఎస్ఈ, డిఈ, ఏడిఈ, ఏఈలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేవల్లిలో విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థితిలో



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో ఓ విద్యుత్ స్తంభం తీగల గందరగోళంతో ప్రమాదకరంగా మారింది. స్తంభంపై అనేక విద్యుత్, కేబుల్ వైర్లు ఒకదానికొకటి చిక్కుకుని వేలాడుతున్నాయి. కింద షాపులు, నివాస సముదాయాలు ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలి, వర్షానికి తీగలు తెగిపడే ప్రమాదం ఉందని, తక్షణమే విద్యుత్ శాఖ స్పందించి వైర్లు సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పెబ్బేరు 12వ వార్డులో విద్యార్థులకు క్రీడా మైదానం అభివృద్ధి



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** పెబ్బేరు మున్సిపల్ పరిధి 12వ వార్డు కౌన్సిలర్ వల్లపు రెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో హైస్కూల్ మైదానాన్ని చదును చేయించారు. కంపచెట్లు తొలగించి బుల్డోజర్ ద్వారా క్రీడాప్రాంగణాన్ని సమతలం చేసి, టాయిలెట్ల పునర్నిర్మాణం కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జి. నరసింహ గౌడ్, మండ్ల కురుమూర్తి, మౌనిక, ఎం. జయ, జెడ్.పి.హెచ్.ఎస్ పెబ్బేరు మణెమ్మ, సాయి గీత, బాలమణి, అరుణ కుమారి, వాణిశ్రీ, డి. కృష్ణయ్య, ఎం. నరసింహ, డి. బిసన్న, జి. రవి, అలాగే బసాల వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, సురేష్, సదానందం, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి గాంధీ చౌరస్తా విగ్రహ మందిరం -- కూలిపోయే స్థితిలో శిథిల శిల్పం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో నిలిచిన విగ్రహ మందిరం ఇప్పుడు కాలగర్భంలో కలిసిపోయే దశకు చేరింది. ఏళ్ల తరబడి పట్టించుకోని నిర్లక్ష్యానికి గురి అయిన ఈ నిర్మాణం, ప్రస్తుతం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. స్తంభాల్లోంచి ఇనుప జువ్వలు బయటపడి, గోడలపై గజ్జెలు తెగిపోయినట్టు పగుళ్లు పాకి, పైకప్పు-బేస్ భాగం శిథిల శిథిలంగా మారాయి. గాంధీ విగ్రహం మాత్రం నిర్మలంగా నిలిచినా, చుట్టూ మందిరం మాత్రం "ఎప్పుడు కూలిపోతానో?" అన్నట్టు నిలబడి ఉంది.

# నిలువ నీడ లేదాయె





**విజేత, చొప్పదండి :** " ఎండాకాలం అంటేనే భగభగమండి సూరీడు.. రోజురోజుకూ పెరిగే ఉష్ణోగ్రత లు.. వేడిగా తాకే వడగాలులు. వాటి దాటికి గురయ్యే వడదెబ్బలే గుర్తు కొస్తాయి. ఇలాంటి సీజన్లోనే శుభకార్యా లు ఎక్కువగా ఉంటాయి. తప్పనిసరి వెళ్లాల్సిన పరిస్థితులూ ఎదురవుతుం టాయి. కార్లు, వాహనాలున్న కుటుం బాలకు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎండా కాలం ప్రయాణాలంటేనే పెద్ద పరేషాన్. బస్సుల్లో వెళ్లడం ఒకెత్తయితే, వాటి కోసం బస్టాప్ ల్లో వేచి చూడటం మరో కష్టం. చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా , బస్ స్టాప్ లో కనీసం నీడ న కూర్చుండామంటే షెడ్లు, బెంచీలు కూడా లేకపోవడం దారుణం. ప్రయాణికులకు దగ్గరలోని ఫ్లెక్సీ బోర్డులు, హోటళ్లే దిక్కవుతున్నాయి. చాలాచోట్ల రోడ్లపైనే నిల్చోవాల్సి వస్తోంది.

బస్సులు వచ్చేవరకూ ఎండలోనే.
క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
పిల్లలు, వృద్ధుల బాధ వర్ణనాతీతం
ఆటోలు సరుకులు తెచ్చే ఇతర వాహనాలతో ఇబ్బందులు

ఓవైపు ఎర్రటి ఎండ, మరోవైపు నల్లటి తారురోడ్డు వేడి అయినా తప్పని దుస్థితి. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఈ పరిస్థితి ఉంది. ఇక్కడి నుంచి ప్రయాణికులు ధర్మారం లక్షట్ పేట్ మంచిర్యాల్ జగిత్యాల్, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్తుంటారు. ఇంకోపక్క కరీంనగర్ వెళ్లే ప్రధాన కూడలిగా ఉన్నా... ఇక్కడ కూడా ఎలాంటి బస్టాప్ షెడ్డు, ఏర్పాట్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

**ఇప్పటి నుంది కష్టమే'**

ఇప్పుడే 30-40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి. ఇప్పటికే 37లీ దాటిన ఉష్ణోగ్రత రెండు రోజుల్లో 40 డిగ్రీలకు చేరుతుందని వాతావరణ శాఖ హెచ్చరిక గమనార్హం. మార్చి మొదటి, రెండోవారంలోనే ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలుంటే ఇకముందు ఎండ ఎంత ప్రచండంగా ఉంటుందోనని మండల వాసులు ఇప్పటి నుంచే బెంబేలెత్తుతున్నారు. ఇలాంటి ఎండల్లో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు కనీస జాగ్రత్త లు తీసుకోవాల్సిందే. వ్యక్తిగతంగా ఎంత జాగ్రత్త లు తీసుకున్నా. ఇలా రోడ్లపై బస్సులు, వాహనాల కోసం వేచి చూడాల్సి వచ్చినప్పుడు ఇబ్బందే. పక్కన చెట్టో, హోటలో ఉంటే సరి. లేదంటే అవి వచ్చేదాకా అలా ఎండలో ఉండిపోవాల్సిందే.

**ప్రమాదాలకూ ఆస్కారం**

బస్టాప్లు లేకపోవడం రోడ్డు ప్రమాదాలకూ కారణంగా మారుతోంది. నియోజకవర్గ కేంద్రంలోనే బస్టాప్ లేక ప్రయాణికులంతా రోడ్డుపైనే వేచి ఉండటం, బస్సు దిగడం చేస్తున్నారు. వాహనాలు వేగంగా వెళ్తుంటతాయి. దాంతో ఈ స్థలం ప్రమాదాలు జరుగుతాయేమోనని భయపడుతున్నారు నిత్యం వందలాదిమంది ప్రయాణికులు, మరి భారీ వాహనాలతో ఇది చాలా రద్దీగా ఉండే హైవే. ఇక్కడ వాహనాలూ వేగంగా వెళ్తుంటాయి. ప్రమాదాలకూ ఆస్కారం ఉంటుంది. ఇవన్నీ ఒకెత్తయితే.. ప్రస్తుత వేసవి ఎండలు ప్రయాణికులకు మరింత ఇబ్బందిగా మారుతున్నాయి. బస్సులు, ఆటోల కోసం రోడ్డుపైనే వేచిచూడాల్సి వస్తోంది. ప్రమాదాలకు ఆస్కారం ఉండే చోటు కావడం. తో ఇక్కడ సరైన బస్టాప్ ఉండాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. వృద్ధులు, స్కూల్ పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉంటోంది. షెడ్లు, బెంచి లైనా పెట్టించరూ.. బస్ స్టాప్ ఏర్పాటు అంటే. ఏదో పెద్ద బస్టాండ్ అంత అవసరం లేదు. కనీసం ఓ పదిమంది కూర్చునేలా బెంచీలు, ఆపై ఎండ, వానకు ఇబ్బంది లేకుండా ఓ పక్కా షెడ్డు ఉంటే సరిపోతుందని ప్రయాణికులు అంటున్నారు.

**షెల్టర్లు కట్టించాలె**

ఈ స్థలాల్లోఎప్పుడూ పబ్లిక్ బాగానే ఉంటరు. వాహనాల రాకపోక లూ ఎక్కువగానే ఉంటయ్, బస్టాప్ లేకపోవడం, ఇబ్బంది కరం ఇక్కడ ఇస్టాప్ కట్టిస్తే బాగుంటుందని ప్రయాణికుల అభిప్రాయం ఎండలోనే నిల్చుంటున్న ప్రయాణికులు తీవ్రమైన ఎండలను వడగాలులను దృష్టిలో పెట్టుకుని షెడ్లతో పాటు చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి





కూలీలకు 800 రూపాయలు రోజువారి కూలి ఇవ్వాలి.

200 రోజులు ఉపాధి హామీ పని దినాలు కల్పించాలి.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** రాయపోల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి, ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాన్ని పరిశీలించి కూలీలను సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ... గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో వామపక్ష పార్టీ ఎంపీలు కేంద్రంలో కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని సాధించడం జరిగింది. కానీ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు కనీస సదుపాయాలు కరువయ్యాయన్ని పెండింగ్ బిల్లులు ఆరువారాలు నుండి రావడంలేదని ఇలాంటి సమయంలో కూలీలు బ్రతకడం కష్టమవుతుందని జాన్ వెస్లీ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఇచ్చే 90 శాతం రూపాయలను గతంలో ఇస్తే ఇప్పుడు 60 శాతం రూపాయలు ఇస్తానంటూ చెప్పడం పేదలకు ఉపాధి పథకాన్ని దూరం చేయడమే అని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలను కల్పించి రోజువారీ కూలీ 800/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపైన ఈనెల 20న మండల కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మార్చి చివరలో చలో కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర



నిర్వహిస్తామని అందుకు కూలీలు సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.

# బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలి

నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి.

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**విజేత, పినపాక :** బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ మణుగూరు పర్యటన సందర్భంగా మణుగూరు లో కలెక్టర్ ని కలిసి ఈ విషయంపై మాట్లాడి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టి పి ఎస్ నిర్మాణం కోసం నిర్వాసిత



గ్రామాల ప్రజలు భూములు ఇచ్చి, దాని నుండి వెలువడే కాలుష్యాన్ని భరిస్తూ, రోగాల బారిన పడుతూ ఇబ్బంది పడుతుంటే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా, బయటి ప్రాంతాలకు తరలించడం వలన నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా



తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# విద్యార్థులు తమ భవిష్యత్తుకు తామే పునాది వేసుకోవాలి

మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి.

మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి.







**విజేత :** మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కళ్యాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలను ఎదుర్కొనేందుకు విచక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈ వయసులో అనేక హార్మోనల్ అసమతుల్యత వల్ల, మనని ప్రభావితం చేసే వివిధ సామాజిక మాధ్యమాల వల్ల, చెడు వ్యసనాలకు లోనయ్యే ప్రమాధం ఉందని, వీటికి దూరంగా ఉంటూ చదువు పైనే దృష్టి మరల్చాలని, కోరుతూ, దుర్వ్యసనాల వల్ల సమాజంలో జరుగుతున్న వివిధ పరిణామాలను ఉదాహరణలతో వివరించారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం నిషేధమని, తద్వారా వారి తల్లిదండ్రులకు కూడా కేసు నమోదవుతుందన్నారు. విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యర్థులు సీనియర్ ఉపాధ్యాయులు ఎం వేణు, మస్తానయ్య, లలిత,మమత, రాజా సింహ, దయానంద్, స్రవంతి, కళ్యాణ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం అన్ని దానుల కంటే శ్రేష్ఠమైనది

వేల్పూర్ సాయిబాబా దేవాలయం వద్ద అన్నదానము





**విజేత, బాల్కొండ :** అన్నదానం అంటే ఆకలితో ఉన్నవారికి, పేదవారికి లేదా భక్తులకు ఆహారాన్ని దానం చేయడం. హిందూ సంప్రదాయంలో దీనిని "మహాదానం" గా పరిగణిస్తారు. ఎందుకంటే ఆహారం లేకపోతే జీవం నిలబడదు. కాబట్టి అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారు. ఇది నిస్వార్థ సేవ మరియు కరుణకు ప్రతీక. అచ్చంగా అలాగే విశ్వసిస్తూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అన్న ఆర్యోక్తిని అక్షరాలా తూచా తప్పకుండా ఆచరణాత్మకంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారు వేల్పూర్ సాయిబాబా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. దానికి తోడుగా అన్నదానంలో భాగంగా అన్నదాతలు మేము సైతం అంటూ గురువారం జాగిర్యాల గ్రామానికి చెందిన బొంగు వాణి నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులు మరియు అమెరికాలో ఉంటున్న మోతె గ్రామానికి చెందిన పోతుగంటి సౌమ్య బాలరాజు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి అన్నదాతలుగా నిలిచారు. ఒకవైపు ధ్యాన మందిరంలో భజన కళాకారులు భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తులచే ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. శివాలయంలో బోనగిరి గంగాధర్ అర్చకులు మొక్కుకున్న భక్తుల కొరకై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసి వ్రత దంపతులను, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. తదనంతరం భక్తుల సౌకర్యార్థమై మహా అన్నదానం చేశారు.

# రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం, నరేందర్‌రెడ్డికి బుయ్యని శుభకాంక్షలు

### ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబును కలిసిన శ్రీనివాస్ రెడ్డి





**విజేత తాండూరు :** తెలంగాణ రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం, నరేందర్ రెడ్డిని,వికారాబాద్ జిల్లా తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,గురువారం ఉదయం వేం, నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన శుభ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాంక్షలు తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటీ శాకమంత్రి శ్రీధర్ బాబును కూడా శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యక్తి గత వ్యాపారంతోపాటు తాండూర్ రాజకీయాల గురించి చర్చించినట్టు సమాచారం. జిల్లా పరిషత్ చైర్మన్ కోసం కూడా మంతనాలు జరిపినట్టు సమాచారం

# జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగలి

### ఎస్పీ అఖిల్ మహజాన్



**విజేత, అదిలాబాద్ ప్రతినిధి:** జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు 37 కెమెరాల ప్రారంభం ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధి నందు 250 కెమెరాలతో నిఘా. ఒక కెమెరా వందమంది పోలీసులతో సమానం నేరాలు, దొంగతనాలు జరగకుండా 24 గంటల పర్యవేక్షణ. 37 కెమెరాలను అందించిన ఆదిలాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. జిల్లా వ్యాప్తంగా సిసిటీవి కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలో కొనసాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా అందజేసిన 37, 21 నూతన 16 రిపేర్ చేసిన కెమెరాలను, కెమెరాలను జిల్లా ఎస్పీ అధికారులు డాక్టర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తుందని, 24 గంటలు పర్యవేక్షణతో దొంగతనాలను నేరాలను, ఘోరాలను అరికట్టవచ్చని, ఒకవేళ జరిగిన వాటిని ఛేదించవచ్చని ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు తమ వార్డులలో కనీసం 10 కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, అదే విధంగా గ్రామాలలో ఎన్నికైన నూతన సర్పంచులు తమ గ్రామాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను జరగకుండా అడ్డుకోవడానికి, ఒకవేళ జరిగిన నేరాలలో నిందితులను పట్టుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పట్టణంలో ప్రస్తుతం 250 కెమెరాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు సిబ్బందితో 24 గంటలు పర్యవేక్షణతో కొనసాగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, మహాలక్ష్మి వాడ, రిమ్స్ ప్రాంగణాల నందు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార సంస్థల సంఘాలు, ఇతర సంఘాలు సిసిటివి కెమెరాల ఏర్పాటుకు జిల్లా పోలీసులతో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న మొత్తం సీసీటీవీ కెమెరాలను హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని, సీసీటీవీ కెమెరాలు ప్రజల రక్షణ, భద్రత, బాధ్యతలను చేసే పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, ఐఎంఏ అధ్యక్షుడు వెంకటరెడ్డి, డాక్టర్లు, రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగాశ్రీకొడవటంచలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



రథోత్సవం ప్రారంభించినజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలోని రేగొండ మండలంలోగల కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రథం ముందు టెంకాయకొట్టి రతాన్ని ప్రారంభించారు.కన్నుల పండుగ గా శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులతో పాటు రథాన్ని లాగి స్వామివారి ముందుకుకదిలించారు.అనంతరం గర్భాలయంలో స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ నామినేని సంపత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈఓ మహేష్, డీఎస్పీ సంపత్ రావు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి భక్తులు మొక్కులు సమర్పించినారు.

# అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం బారసాల కార్యక్రమం..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగాపురం సర్పంచ్ రేసు మమత..



**విజేత: మొగుళ్ళపల్లి మండలం :** చిన్నారులకు సరైన ఆరోగ్య పునాది వేయడమే అంగన్వాడీల ముఖ్య ఉద్దేశమని, వారి ఆరోగ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని రంగాపురం గ్రామ సర్పంచ్ రేసు మమత స్పష్టం చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గల అంగన్వాడీ 2వ సెంటర్ లో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆధ్వర్యంలో బారసాల మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సర్పంచ్ రేసు మమత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారం వల్ల తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదలపై అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సాధించాలని ఆమె ఆదేశించారు. చిన్నారుల బరువు, ఎత్తులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఉన్నట్లు గుర్తిస్తే..వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తూ..అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మాట్లాడారు. గర్భిణీలకు జరిపే శ్రీమంతాల కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మనకు స్థానికంగా దొరికే ఆకుకూరలు, పండ్లు తినడంతో పాటు అంగన్వాడీలో అందించే పాలు, గుడ్లు మరియు భోజనం చేస్తే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే చిరుధాన్యాలు కచ్చితంగా ఆహారంలో ఒక పూట భోజనంలో చేర్చుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం పిల్లలకు తినిపించాలన్నారు. 2 సంవత్సరాల వరకు పిల్లలకు తల్లిపాలు కొనసాగించాలని, జంక్ ఫుడ్ మరియు బయట తయారు చేసిన ఫుడ్ తినకుండా ఇంట్లోని ఆహారం మాత్రమే తీసుకోవాలని వివరించారు. ఈ క్రమంలో 3 చిన్నారులకు బారసాల కార్యక్రమం, 1 పాపకి అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడీ సూపర్వైజర్ కె రజిత పర్యవేక్షణలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రేసు మమత అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, గ్రామ పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ భవిష్యత్తు కోసం మద్యపానంపై కఠిన చర్యలు”

### మద్యపాన నిషేధం కోసం పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేసిన సర్పంచ్ చౌలం కేశవరావు , ఉపసర్పంచ్ ఈసం కోటేశ్వరరావు, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ..



**విజేత,, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ పోలీసు అధికారులకు వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ చౌలం కేశవరావు ఉపసర్పంచ్ ఈసం కోటేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**ఈ సందర్భంగా మాట్లాడుతూ**

గ్రామంలో పెరుగుతున్న మద్యపాన ప్రభావం వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు మరియు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశంలో మద్యపాన నిషేధంపై తీర్మానం చేయబడినట్లు తెలిపారు. గ్రామ పరిధిలో ఎవరైనా మద్యం విక్రయం లేదా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారికి రూ.25,000 జరిమానా విధించాలని తీర్మానించామని వెల్లడించారు. అదేవిధంగా, మద్యం అక్రమ విక్రయాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించి పట్టించేందుకు సహకరించిన వారికి ప్రోత్సాహకంగా రూ.2,000 నగదు బహుమతి అందజేయాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకొని, యువత భవిష్యత్తు దృష్ట్యా మద్యపానాన్ని పూర్తిగా అరికట్టాలని వారు పోలీసు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీటింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, ఇన్విజిలేటర్ల విధులు, విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ పరీక్షలుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, భద్రత వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు ఎలాంటి మాల్ప్రాక్టీసులకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించిన తదుపరి మాత్రమే పరీక్షాకేంద్రాల్లోకఅనుమతించాలని సూచించారు.ఈ కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్నుఅడిగితెలుసుకున్నారు.మొదటి సంవత్సరం పరీక్ష జరుగుతుందని 228 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 10 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “శివాజీ జయంతి ర్యాలీపై సుమోటో కేసులు అన్యాయం

### టిఆర్పి మొగుళ్ల పల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్ ..



**విజేత:మొగుళ్ళపల్లి :** కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీకి సంబంధించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడాన్ని టిఆర్పి మొగుళ్ళ పల్లి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ పటేల్ తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 19న హనుమాన్ దేవాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా శాంతియుతంగా నిర్వహించిన శోభాయాత్రపై కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. మున్నూరు కాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సామాజిక వర్గం తరపున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో బారి చేరికలు..

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు రవి పటేల్..



**విజేత: చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో యువత పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన యువతకు కండువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడుతున్న పార్టీ టీఆర్పీ మాత్రమేనని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మోసాలను ప్రజలు గుర్తుంచుకున్నారని, ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. అలాగే తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటాలు యువతను ఆకర్షిస్తున్నాయని, ప్రతి గ్రామం -- ప్రతి గడపకు పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే 2028 లక్ష్యంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ, తెలంగాణలో పెద్ద ఎత్తున యువత టీఆర్పీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మేము మాత్రమే కాకుండా మా కుటుంబ సభ్యులను, ఇతరులను కూడా పార్టీతో కలుపుకొని ముందుకు తీసుకెళ్తామని, తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా కోఆర్డినేటర్ మరియు పార్టీలో చేరిన నాయకులు లక్ష్మణ్ ప్రసాద్ స్ఫూర్తి వైద్య మంద రాజేష్ పైడిపాల సురేష్ గణేష్ శివ సంజయ్ చంద్రమౌళి పార్టీలో చేరారు.

# ఉపముఖ్యమంత్రి కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకకు గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆయనతో పాటు సతీమణి శారద రెడ్డి, కుమారుడు నవనీత్ రెడ్డి నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

# మల్టీపర్పస్ ఉద్యోగి వెంకటయ్య మృతి -- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ గ్రామపంచాయతీ ఉద్యోగి వెంకటయ్య గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**విజేత, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ అంకిత్ మణుగూరు ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, అవసరమైన వైద్య పరికరాలు, మందుల నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం కనిపించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గణపురంలో ఘనంగా లైన్మెన్ దివస్ వేడుకలు



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జాతీయ లైన్మెన్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యుత్ రంగానికి వెన్నెముకగా నిలిచిన లైన్‌మెన్‌ల సేవలను గుర్తించడం, వారి నిస్వార్థ సహకారాన్ని గౌరవించడం కోసం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ , విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తారు. బుధవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏ ఈ ఆధ్వర్యంలో లైన్మెన్ లకు సన్మానించారు, అనంతరం కేక్ కట్ చేసి జాతీయ లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం

ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.

తూలేకలాన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



**విజేత, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో (సిఎంఆర్ఎఫ్) సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కులు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిని చేశారు. ఈ సందర్భంగా బాధితులకు దొడ్డి పద్మకి 28,000/- రూపాయలు, కోడూరి సత్యమ్మకి 22,000/- రూపాయలు, కొండా వెంకటేష్ కి 17,000/- రూపాయలు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ పండ్ పేదలకు గొప్ప వారం లాంటిది అని ఇంకా గ్రామంలో ఇంకా 40 మందికి అతి త్వరలోనే సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు రానున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ బండి సంతోష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు శేషంక్ రెడ్డి, కోడూరి పండు, మక్కపల్లి అంజయ్య, దాచాపెల్లి రమేష్, సమా తిరుమల్ రెడ్డి, దయ్యాలా కుమార్, కలకొండ కృష్ణ, గుజ్జారామేయ్య, బండి వెంకటేష్, పంబలి పందు బోడ విజయ్, కొన్ రెడ్డి సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాలువలోకి పల్టీ కొట్టిన కారు

ఇద్దరు మృతి . . . నలుగురికి తీవ్ర గాయాలు

ఘటన స్థలాన్ని సీపీ సందర్శన



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర శివారులో కారు బోల్తా ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన చింతల శ్రీనివాస్ ఇటుకల బట్టి వ్యాపారస్తుల వద్ద పని చేస్తున్నారు.



కార్మికులు నాందేడ్ కు ఫ్యామిలీ విషయం మాట్లాడడం కోసం వెళ్లి తిరిగి ప్రయాణం అవుతున్న సందర్భంలో గురువారం తెల్లవారుజామున నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో గల మారుతి ఈకో టి.ఎస్ 17 కె 0762 గల వాహనమును కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన కెనాల్ పై నుంచి క్రిందపడి మూడు పల్టీలు కొట్టడంతో ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఇద్దరు మామూలు గాయాలతో బయటపడ్డారు. సంఘటన స్థలాన్ని సీపీ పి. సాయి చైతన్య పర్యవేక్షించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ముఖ్యంగా బైపాస్ రోడ్డులో అతివేగంగా వాహనాలు నడపరాదని హెచ్చరించారు. సీపీ వెంట డిచ్ పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్, నిజామాబాద్ రూరల్ ఎస్ హె చ్ఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

## గోనెల విజయలక్ష్మి కి అశ్రునివాళి

అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు






**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి అనారోగ్యంతో పాల్వంచలో మృతి చెందారు. ఆమెకు సంతాపచూచికంగా ఖమ్మం జిల్లా నాయకులుశ్రద్ధాంజలిఘటించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకుల పొదల రవికుమార్ శెట్టి రంగారావు కొత్త సీతారాములు పసుపులేటి దేవేందర్ గోవిందు శ్రీనివాసరావు సూరం శెట్టి భాస్కరరావు సూరం శెట్టి నాగభూషణం వేముల కృష్ణ ప్రసాద్ సూరం శెట్టి శేఖర్ కనిశెట్టి నరసయ్య పగడాల మంజుల పసుపులేటి లక్ష్మి తోట సుజలా రాణి గుంటుపల్లి శ్రీదేవి యాస రామారావు మదూరి పూర్ణ సముద్రాల శ్రీనివాసరావు మేకల రమణ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆన్ లైన్ మోసాలు

(సి.హెచ్.ప్రతాప్)

హైదరాబాద్ మహానగరంలోని మల్కాజ్‌గిరి ప్రాంతంలో నివసించే ముప్పై ఐదేళ్ల ఆ యువకుడికి ఆ రోజు ఉదయం తన మొబైల్ కి వచ్చిన ఒక సందేశం జీవితాన్నే మలుపు తిప్పుతుందని అస్సలు ఊహించలేదు. సామాన్య మధ్యతరగతి జీవితం గడుపుతున్న అతనికి, తన కష్టార్జితాన్ని తక్కువ కాలంలోనే రెట్టింపు చేసుకోవాలనే చిన్న ఆశ కలిగింది. సరిగ్గా అదే సమయంలో 'బార్క్లేస్' అనే పేరుతో ఉన్న వాట్సాప్ సమూహంలో అతడిని ఎవరో చేర్చారు. ఆ సమూహంలో రోజూ వందల కొద్దీ లాభాల తాలూకు చిత్రాలు, స్టాక్ మార్కెట్ చిట్కాలు కనిపిస్తూ ఉండేవి. అవి చూస్తుంటే నిజంగానే అక్కడ అద్భుతాలు జరుగుతున్నాయని, అందరూ ధనవంతులైపోతున్నారని అతనికి నమ్మకం కలిగింది. ఆ సమూహంలోని సభ్యులు తాము సంపాదించిన లక్షల రూపాయల లాభాలను చూపిస్తూ పెట్టిన సందేశాలు అతడిని ఆకర్షించాయి. కష్టపడకుండానే సంపదను సృష్టించవచ్చనే మాయ మాటలు నిజమని భ్రమపడ్డాడు. తన సాధారణ ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయం కంటే ఇలాంటి పెట్టుబడుల ద్వారా వచ్చే లాభం తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తుందని కలలు కన్నాడు. ఆ సమూహంలో నిరంతరం సాగే చర్చలు, నకిలీ ధృవీకరణ పత్రాలు అతడి విచక్షణ జ్ఞానాన్ని మందగించేలా చేశాయి. లోతైన పరిశీలన లేకుండానే ఆ అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మి తన జీవితకాల పొదుపు మొత్తాన్ని పణంగా పెట్టడానికి సిద్ధమయ్యాడు. ఆ క్షణంలో అతనికి తెలియదు అది ఒక అగాధమని, తన సర్వస్వాన్ని దోచుకోవడానికి వేసిన పన్నాగమని.ఆ సమూహంలో 'సాన్య' అనే పేరుతో ఒక మహిళ పరిచయమైంది. ఆమె పంపే మాటలు, చూపే సెబీ గుర్తింపు పత్రాలు అన్నీ అత్యంత నమ్మశక్యంగా ఉండేవి. నకిలీ పత్రాలను అసలైనవిగా సృష్టించడంలో ఆ కేటుగాళ్లు ఎంతగా ఆరితేరిపోయారో ఆ యువకుడు గమనించలేకపోయాడు. మొదటగా పరీక్షా నిమిత్తం అతను యాభై వేల రూపాయలను పెట్టుబడిగా పెట్టాడు. మరుసటి రోజే ఆ పెట్టుబడిపై భారీ లాభం వచ్చినట్లు ఒక వెబ్‌సైట్ తెరపై కనిపించింది. ఆ చిన్న లాభం అతడిలో అత్యాశను రేకెత్తించింది. ఇనిస్టిట్యూషనల్ స్టాక్స్, పబ్లిక్ ఇష్యూస్ అంటూ రకరకాల ఆశలు చూపిస్తూ ఆ ముఠా అతడిని మరింత పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించింది. తన వద్ద ఉన్న పొదుపు మొత్తాన్ని, స్నేహితుల వద్ద తీసుకున్న అప్పులను కలిపి మొత్తం పన్నెండు విడతలలో ముప్పై ఆరు లక్షల ముప్పై ఐదు వేల పది రూపాయలను వారి ఖాతాలకు బదిలీ చేశాడు.ఆ మహిళ మాటల్లోని నేర్పు, ఆమె చూపిన నకిలీ లాభాల గ్రాఫ్‌లు అతడిని పూర్తిగా మాయలో పడేశాయి. ఒక్కో విడతలో లక్షల రూపాయలు బదిలీ చేస్తున్నప్పుడు కూడా అది తన ఉజ్వల భవిష్యత్తు కోసం చేస్తున్న పెట్టుబడి అని అతను గట్టిగా నమ్మాడు. తన కుటుంబ అవసరాల కోసం దాచుకున్న ప్రతి పైసాను, అత్యవసరాల కోసం ఉంచిన నిధులను సైతం ఆ కేటుగాళ్ల ఖాతాల్లోకి గుమ్మరించాడు. ఆ మోసగాళ్లు అతడికి ఎప్పటికప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తూ, మరింత ఎక్కువ మొత్తం పెడితే ఇంకా పెద్ద ఎత్తున లాభాలు వస్తాయని ఊరించారు. ఆ ఉచ్చులో చిక్కుకున్న అతను వెనకాముందూ ఆలోచించకుండా తన ఆర్థిక స్థోమతకు మించి అప్పులు చేసి మరీ ఆ భారీ మొత్తాన్ని పణంగా పెట్టాడు.అతను చూస్తున్న వెబ్‌సైట్ తెరపై అంకెల రూపంలో లాభం ఏడు కోట్ల రూపాయలకు చేరుకుంది. ఆ అంకెలను చూసి మురిసిపోయిన అతను ఆ సొమ్మును తన సొంత బ్యాంకు ఖాతాకు మళ్లించుకోవాలని ప్రయత్నించినప్పుడు అసలు రంగు బయటపడింది. ఆ ఏడు కోట్ల లాభాన్ని తీసుకోవాలంటే మరో రెండు శాతం ప్రాసెసింగ్ రుసుము చెల్లించాలని, అప్పుడే ఖాతా తెరుచుకుంటుందని వారు కొత్త నిబంధనలు పెట్టారు. అప్పటికే తన వద్ద ఉన్నదంతా పోగొట్టుకున్న ఆ వ్యక్తికి మెల్లగా అనుమానం రావడం మొదలైంది. తాను పెట్టిన పెట్టుబడిలో కేవలం ఐదు వేల రూపాయలు మాత్రమే తిరిగి వచ్చాయని, మిగిలిన ముప్పై ఆరు లక్షల ముప్పై వేల పది రూపాయలు కేటుగాళ్ల పాలయ్యాయని గ్రహించేసరికి జరగకూడని నష్టం జరిగిపోయింది. కళ్లెదుటే కనిపిస్తున్న ఆ కోట్ల రూపాయల లాభం కేవలం ఒక దృశ్య భ్రమ అని, తనను నిలువునా ముంచడానికి వేసిన రంగుల వల అని తెలుసుకునే సరికి అతనికి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ఆ సమూహంలోని వ్యక్తులను సంప్రదించాలని ప్రయత్నించగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పడం, మరిన్ని నిధులు అడగడం మొదలుపెట్టారు. తన జీవితకాల సంపాదన అంతా ఆవిరైపోయిందని, అప్పుల ఊబిలో కూరుకుపోయానని ఆ యువకుడు తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. మధ్యతరగతి కలలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో ఈ ఘోర పరాజయం అతడికి కఠినంగా నేర్పింది. ఆ క్షణాన తన అసహాయతను చూసి తనే కుమిలిపోయాడు.వెంటనే అతను మల్కాజ్‌గిరి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఆధునిక సాంకేతికతను వాడుకుని ఇలాంటి మోసాలకు పాల్పడే వారు సామాన్యుల ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినప్పటికీ ఇలాంటి మోసాల నుండి రక్షణ పొందడానికి ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధం. తెలియని వ్యక్తులు పంపే లింకులను నొక్కడం, గుర్తు తెలియని వాట్సాప్ సమూహాలలో చేరడం వంటివి ఎంత ప్రమాదకరమో ఈ ఘటన నిరూపించింది. సెబీ వంటి అధికారిక సంస్థల వెబ్‌సైట్లలో తనిఖీ చేయకుండా ఎటువంటి పెట్టుబడులు పెట్టకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కష్టపడకుండా వచ్చే లాభం వెనుక ఎప్పుడూ ఒక ప్రమాదం పొంచి ఉంటుందని ఈ బాధితుడి అనుభవం స్పష్టం చేస్తోంది. డిజిటల్ యుగంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించేటప్పుడు మితిమీరిన విశ్వాసం ప్రాణాంతకమని, ప్రతి అడుగులోనూ అనుమానం ఉండాలని అధికారులు పదేపదే చెబుతున్నారు. బాధితుడు సమర్పించిన ఆధారాల ప్రకారం నిందితుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసే ప్రక్రియను పోలీసులు వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలను విశ్లేషించి దోషులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఇటువంటి నేరాలు జరిగిన వెంటనే మొదటి గంటలోనే ఫిర్యాదు చేయడం వల్ల పోగొట్టుకున్న సొమ్ము తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని సైబర్ నిపుణులు వివరిస్తున్నారు. సామాజిక స్పృహ లేకపోవడం, త్వరితగతిన ధనవంతులు కావాలనే తపన నేరగాళ్లకు వరంగా మారుతోంది. విద్యావంతులు సైతం ఇలాంటి మాయాజాలంలో పడిపోవడం విచారకరం. ఆన్‌లైన్ ప్రపంచంలో కనిపించే ప్రతిదీ నిజం కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ఇటువంటి కేటుగాళ్ల ఆటలు సాగవు.
(సి.హెచ్.ప్రతాప్)

## సెక్స్ వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగించరాదు

నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తప్పని పరిస్థితుల్లో సెక్స్ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య జిల్లా సంక్షేమ అధికారి డి పద్మ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సెక్స్ వృత్తి ఈ తరంతో వదిలి భవిష్యత్తు తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ, షీ టీమ్ అందుబాటులో ఉందని తెలిపారు. తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య, జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పురుషోత్తం, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సీపిఓ మొయిజ్ అహ్మద్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ, ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బంది ని, పీర్ ఎడ్యుకేటర్లను ఆఫీస్ సిబ్బందిని, మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

పరీక్ష కేంద్రాల్లో లోపాలపై అధికారులపై అసహనం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ లో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల, ఉషోదయ, విద్యా వికాస్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోధన్ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియజేయాలని డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ ను ఆదేశించారు. గురువారం ఫస్టియర్ గణితం-1బి, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్ష జరుగగా, ఆయా కేంద్రాలలో పరీక్షలకు గైర్హాజర్ అయిన విద్యార్థుల సంఖ్య గురించి కలెక్టర్ ఆరా తీశారు. విజేత జూనియర్ కళాశాలలో మొత్తం 441 మందికి గాను 12మంది గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ స్వర్ణలత తెలిపారు. ఉషోదయ కాలేజీలోని సెంటర్ లో 358 మందికి గాను 21 మంది హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ అనిల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, విద్యా వికాస్ జూనియర్ కాలేజీ లోని సెంటర్ లో 406 మంది విద్యార్థులకు 398మంది హాజరయ్యారని 8 మంది గైర్హాజర్ అయినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రవీందర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బాలికలను మహిళా సిబ్బంది తనిఖీ చేసే ప్రక్రియకు సహకారం అందించాలని ఏ ఎన్.ఎం లకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## 536మంది విద్యార్థులు గైర్హాజర్ ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో జిల్లాలో ఒక విద్యార్థి కాపీయింగ్ చేస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. గురువారం మొదటి సంవత్సరం మ్యాథ్స్-1బి, జూవాలోజి, హిస్టరీ , ఒకేషనల్ పరీక్షలు ప్రశాంతంగా జరగగా 97శాతం విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. కాగా డిచ్ పల్లి స్కూల్ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం 536 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని తెలియజేశారు. మొత్తం 17,637 మంది విద్యార్థులకు గాను17,101 మంది హాజరయ్యారని తెలియజేశారు. జనరల్ లో మొత్తం 14,825మంది విద్యార్థులకు గాను 14,458 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ లో 2,812 మంది విద్యార్థులకు గాను 2,643 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. జిల్లాలో మొత్తం 58 పరీక్షా కేంద్రాలకు గాను 57 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి 3 పరీక్ష కేంద్రాలు,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు19, హై పవర్ కమిటీ 6, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం 29 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారని తెలియజేశారు.

## ఎంపీ వద్దిరాజు తన వీరాభిమాని జిల్లపల్లికి ఆశీస్సులు




**విజేత ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన వీరాభిమాని జిల్లపల్లి ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం జిల్లా వెంకటగిరికి చెందిన ఉపేందర్ కు వద్దిరాజు రవిచంద్ర అంటే చాలా కాలంగా ఎనలేని అభిమానం,గౌరవం. రవిచంద్ర రూపాన్ని ఉపేందర్ తన ఛాతిపై పచ్చబొట్టు పొడిపించుకుని గుండె నిండా గౌరవాన్ని, అభిమానాన్ని మరింత పెంచుకున్నారు.అలాగే, ఉపేందర్ ధరించే చొక్కాపై కూడా ఎంపీ రవిచంద్ర ఫోటో ఉన్న స్టిక్కర్ విధిగా ఉంటుంది.ఈ వీరాభిమాని అంటే ఎంపీ రవిచంద్రకు కూడా ఎనలేని ప్రేమ. పుట్టినరోజు సందర్భంగా గురువారం తనను కలిసిన ఉపేందర్ ను ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి ఆశీస్సులు అందజేశారు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 108 అంబులెన్స్లపై ప్రోగ్రాం మేనేజర్ ఆకస్మిక తనిఖీ



**విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** రెబ్బెన మండల కేంద్రంలో గురువారం రోజు ఉన్నటువంటి 108 మరియు 102 అత్యవసర సేవల అంబులెన్సని 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ ఆకస్మిక తనిఖీ చేసి అందులో ఉన్నటువంటి మెడికల్ స్టాక్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్స్ వర్కింగ్ కండిషన్ రికార్డ్స్ చెక్ చేసి మండల ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా కాల్ వచ్చిన వెంటనే అంబులెన్స్ తొందరగా బయలుదేరాలని సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగింది. అంతే కాకుండా వేసవి కాలం రీత్యాపేషెంట్లకు వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున ఐస్ ప్యాక్ బాక్స్ లను సమకూర్చుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 108 మెడికల్ టెక్నీషియన్ రామన్న పైలెట్ సంతోష్ పాల్గొన్నారు.

## బిచ్కుంద మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన టీఎన్జీవో యూనియన్ సభ్యులు




**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి లను టీఎన్జీవో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ ప్రాజెక్టు సెక్రటరీ విజయలక్ష్మి, జాయింట్ సెక్రెటరీ ప్రమీల, అంగన్వాడి టీచర్లు రాణి, సంతోషి, సావిత్రి, వీణ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పల్లె ప్రగతికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక...మామడలో అదనపు కలెక్టర్ ముందస్తు పర్యటన





**విజేత మామడ:** రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై దృష్టి సారించడానికి ముందస్తు గురువారం రోజున మండలకేంద్రం లో జె సి కిషోర్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,మామడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మినీ గురుకులాలను పరిశీలించారు. ఇందులో ఎంపిడివో, ఎంపివో, సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి మంగేష్, వైద్యులు,సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఢీకొనడంతో మరణించాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం సాగర్ హైవే, నక్కగుట్ట తండా గ్రామ పరిధిలో అందజ 60-65 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తికి ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతను గాయాలతో వుండగా ఈ విషయం డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం రాగా పోలీసులు వెంటనే సంఘటన స్థలనికి చేరుకొని అతడిని పరిశీలించగా అతని తలకు బలమైన రక్తగాయం కలిగి అక్కడే మరణించినట్టు తెలిసింది. అతని శరీరంపై ఎరుపు రంగు టి షర్ట్, చేక్స్ షర్ట్, బ్ల్యూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఈ గుర్తు తెలియని వ్యక్తి గురించి సమాచారం తెలిస్తే యాచారం పోలీస్ స్టేషన్ కు యాచారం పోలీస్ స్టేషన్ నెంబర్. 8712662657, ఎస్సై యు.మధు 8712662377, ఎస్ హెచ్ ఓ యాచారం 8712662363 లకు తెలపగలరని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

## మహాత్మాగాంధీ విగ్రహాన్ని అవమానపర్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల మహేష్



**విజేత,పాపన్నపేట :** మెదక్ పట్టణంలో మహాత్మగాంధీ విగ్రహాన్ని అవమానపరచి ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు ఉప్పల మహేష్ డిమాండ్ చేశారు.మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో గల గాంధీ విగ్రహంపై గుర్తు తెలియని దుండగులు ముఖంపై పెండ పూసి,తలపై చెప్పులు పెట్టి,కొద్దిబాగాన్ని ధ్వంసం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దుండగులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన ఆర్డీవోను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా!

### స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!



**విజేత, శివంపేట :** నర్సాపూర్ నూతన ఆర్డీవో రామకృష్ణ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా మరియు శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామకృష్ణ కు మండలంలోని భూ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా శివంపేట గ్రామములో భూ సమస్య ఉన్నదని ఆర్డీవో దృష్టికి తీసుకువెల్లారు. ఆర్డిఓ సానుకూలంగా స్పందించి భూ సమస్యలు పరిష్కారం నకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి

భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాలి

విద్యార్ధులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

కోదాడ క్రాస్ రోడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్.

**విజేత ఖమ్మం ప్రతినిధి :** విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని హితబోధ చేస్తూ, అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆరోగ్యంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లిశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** ఆసిఫాబాద్: హైదరాబాద్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వధూవరులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలు సాంప్రదాయబద్ధంగా, వైభవంగా కొనసాగగా, పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సుగుణక్క వెంట నార్నూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్, కెరమెరీ మండల నాయకుడు సుజాహిద్ ఖాన్,సంతోష్ మానే, విశ్వనాథ్, మహ్మద్ తదితరులు ఉన్నారు.



## కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని జెకె ఎమ్ ఆర్ ఫౌండేషన్ తరఫున నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

### మండల బిజెపి అధ్యక్షుడు ఆశీరెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జేకేఎంఆర్ ఫౌండేషన్ తరఫున గురువారం మోమిన్పేట్ మండలంలోని రాళ్లగుడుపల్లి, లచ్చనాయక్ తాండ గ్రామ పాఠశాలలో చదువుకున్నటువంటి ఒక నిరుపేద విద్యార్థినికి మెగావత్ పల్లవి మెగా వత్ సంజన వర్త్య మహాలక్ష్మి లకు ఆర్థిక సహాయం 2500 రూపాయలు చెక్కులు మోమిన్ పేట్ మండల భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఆశి రెడ్డిచేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి మాట్లాడుతూ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశేష రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లచ్చానాయక్ తాండ సర్పంచ్ చవాన్ లక్ష్మి రాజు ఉప సర్పంచ్ చరణ్ లక్ష్మి ప్రధానోపాధ్యాయులు రాళ్లగుడపల్లి సర్పంచ్ వర్త్య మహిపాల్ జగదీష్ టి వెంకటేష్ నారాయణ బోయిని అంజయ్య ఎం రాజు ఎం సాయి పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రాతిమ సింగ్ ను కలిసిన తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ!!



**విజేత శివంపేట :** శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మెదక్ జిల్లా కు నూతనంగా విచ్చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శివంపేట మండలానికి, మరియు ఏదుల్లపూర్ గ్రామ అభివృద్ధికి, మరియు అంగన్వాడి కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ విషయంపై సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వేతన బకాయిలు వెంటనే చెల్లించండి:ఏఐటీయూసీ



**విజేత, సత్తుపల్లి :** మున్సిపాలిటీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు ,మెప్మా రిసోర్స్ పర్సన్ లకు 9 నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ గురువారం కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ , కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. గత తొమ్మిది నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని అధికారులకు మొరపెట్టుకుంటూ వినతి పత్రం అందజేశారు 9 నెలల నుంచి వేతనాలు అందక కుటుంబ భారం మోయలేక అప్పులు పాలు అవుతున్నామని రోజువారి జీవనం గడవక అష్ట కష్టాలు పడుతున్నామని కమిషనర్ కు రామదుర్గారెడ్డి చైర్మన్కు మోహన్ నాయక్ లకు మొరపెట్టుకుంటూ మున్సిపాలిటీ కార్మికులు మరియు రిసోర్స్ పర్సన్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడివిడిగా వినతి పత్రాలు అందజేశారు. ఈనెల 19వ తేదీ కల్లా వేతనాలు అందించనిచో నిరవధిక సమ్మెకు వెళతామని అధికారులకు తెలియపరిచారు .ఈ విషయమై చైర్ పర్సన్ మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మరియు మంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా, లక్కినేని ప్రవీణ్ , మెప్మా రిసోర్స్ పర్సన్ లు కుమారి, పద్మ, శివ నాగలక్ష్మి, అనూష, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండాపూర్ సర్పంచ్ కు ద్వారకానగర్ కాలనీవాసుల సన్మానం...



**విజేత మామడ:** కొండాపూర్ గ్రామ సర్పంచ్ మేకల భాస్కర్ గురువారం రోజున ద్వారకానగర్ కాలనీ సందర్శించారు. సర్పంచ్ గా ఎన్నికైన తొలిసారి కాలనీ కి వచ్చిన సర్పంచిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీ నిర్మాణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఏఈ దేవీదాస్,షేక్ మౌలానా, రాజన్న, రామకృష్ణ, మంగళ్ సింగ్,రాజేష్ తదితరులున్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న నిమ్మ రంగారెడ్డి దంపతులు

### భద్రాచల రామయ్య తలంబ్రాలలో పాల్గొనండి

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్ :** కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నాడు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ మండల ప్రెసిడెంట్ నిమ్మ రంగారెడ్డి ప్రతిమ దంపతులు వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకి గురువారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఓలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలన్నారు. గోటి తలంబ్రాలు కావాలనుకునే వారు రామకోటి కార్యక్రమంలో తీసుకోవాలన్నారు.

## సాయిబాబా ఆలయ తృతీయ వార్షికౌత్సవ సందర్భంగా అన్నదానం



**విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయం తృతీయ వార్షికోత్సవం కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో నగర సంకీర్తన, పల్లకీ సేవా, అన్నప్రసాదం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి వచ్చిన నూతనంగా ఎన్నికైనా మున్సిపాలిటి పాలకవర్గం చైర్మన్ వడ్లూరి సరిత, వైస్ చైర్మన్ పెరుమండ్ల మానస తో పాటు అన్నివార్డుల కౌన్సిలర్స్ ను ఆలయ ట్రస్టు కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు దోలిరాజయ్య, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి అనందం,తాటిపెల్లి అంజయ్య,,గుర్రం చంద్రారెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మినర్సయ్య, పిట్టల లచ్చన్న, బ్రాహ్మణపెల్లి నాగరాజా చారీ, గుర్రం రవిందర్ రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, రాజన్న,తాటికొండ మారుతి సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి,బ్రాహ్మణపెల్లి, లత వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తాటికొండ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# పావలాఅనుమతులు-ముప్పావలా తవ్వకాలు

**కొండను మింగేస్తున్న బకాసురులు**

**ఉప్పలచిలుకలో 'కొండంత దోపిడీ?**

**రైతుల పొలాలు నాశనం**

**లబోదిబోమంటున్న రైతులు**

**అనుమతులు కాగితాలకే పరిమితం..**

**వెనుక ఎవరి అండదండలు?**





**విజేత, సత్తుపల్లి :** ప్రకృతి ప్రసాదించిన సంపద కొందరు మైనింగ్ మాఫియా స్వార్థానికి బలైపోతోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఉప్పలచిలుక గ్రామ పరిసరాల్లో సాగుతున్న కంకర రాయి తవ్వకాలు ఇప్పుడు పెను వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. అనుమతులు ఒకచోట.. తవ్వకాలు మరోచోట అన్నట్లుగా సాగుతున్న ఈ వ్యవహారంపై స్థానికులు మండిపడుతున్నారు.

నియమ నిబంధనలు గాలికి..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వారీ నిర్వహణకు నిర్దిష్టమైన లోతు, విస్తీర్ణం మరియు రోజువారీ ఉత్పత్తి పరిమితులు ఉంటాయి. కానీ, ఉప్పలచిలుకలో క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

**అడ్డూఅదుపు లేని తవ్వకాలు**

చరానా అనుమతులు పొంది బారానా సొమ్ము చేసుకుంటున్నారు.అనుమతి పొందిన విస్తీర్ణాన్ని దాటి పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లోకి, గుట్టల్లోకి తవ్వకాలు విస్తరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యావరణ విధ్వంసం**

భారీ పేలుళ్లు, నిరంతరం తిరిగే లారీల వల్ల వెలువడే ధూళితో సమీపంలోని పంట పొలాలు దెబ్బతింటున్నాయి. అంతేకాకుండా, లోతైన తవ్వకాల వల్ల భూగర్భజలమట్టం పడిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి వలన పంటలు దెబ్బ తింటున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గాలిలో కలుషితం ఔతున్న దుమ్ము ధూళి కణాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పెను శాపంగా మారాయి.కలుషితమైన గాలిని పీల్చడం వల్ల లివర్ ఇన్ఫెక్షన్లు జలుబు దగ్గు తదితర వ్యాధులకు గురై వయస్సు పైబడిన వృద్ధులు మరణించడం కూడా జరుగుతుంది.

**అధికార యంత్రాంగం మౌనం.. వెనుక మర్మమేమిటి?**

సాధారణంగా ఇలాంటి భారీ తవ్వకాలు జరిగినప్పుడు మైనింగ్, పర్యావరణ శాఖలు నిరంతరం పర్యవేక్షించాలి. కానీ ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది.

మైనింగ్ శాఖ ( డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ జియాలజీ ) వాస్తవంగా ఎంత రాయి తరలిపోతోంది? ఎంత రాయల్టీ ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు? అనే అంశాలపై స్పష్టత లేదు.

**కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్పీ సిబి )**

కంకర మిల్లులు వల్ల వచ్చే పొల్యూషన్ ను నిలుపుదల చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఢిల్లీ వారికి ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ కంకర మిల్లులు విడుదల చేసే దుమ్ము ధూళి,దువ్వ ఎగిసిపడి చుట్టుపక్కల వాతావరణం కలుషితం అయ్యి ప్రజలు వింత రోగాలకు గురౌతున్నారు.దుమ్ము ధూళి కణాలు వ్యాపించి ప్రజలకు రకరకాల వైరస్ లు, రోగాలు వ్యాప్తి చెంది ప్రజలు ఆసుపత్రిపాలౌతున్నారు.పచ్చని చెట్లు నశించి పోతున్నాయి.వాతావరణం కలుషితం కావడం వల్ల పంట పొలాలు దిగుబడి తగ్గింది.రైతులు తీవ్రంగానష్టపోతున్నారు.పర్యావరణం దెబ్బతింటుంది.ధూళి కాలుష్యంపై స్థానికులు మొరపెట్టుకున్నా తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

**రాజకీయ ఆశ్రయం**

అధికారుల మౌనం వెనుక బలమైన రాజకీయ శక్తుల హస్తం ఉందనే అనుమానాలు గ్రామస్తుల్లో బలంగా ఉన్నాయి. "అధికార అండ లేకుండా ఇంత బహిరంగంగా నిబంధనల ఉల్లంఘన సాధ్యం కాదు" అని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో పారదర్శకత లోపించడం ప్రధాన సమస్య. అధికారులు తక్షణమే స్పందించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది: అసలు లీజుకు ఇచ్చిన విస్తీర్ణం ఎన్ని ఎకరాలు?

**ప్రస్తుతం తవ్వుతున్నది ఎంత?**

సెట్ అవుట్ ( సెట్ అవుట్ ) నిబంధనలుపాటిస్తున్నారా?

పర్యావరణ అనుమతి ( ఈసీ ) పత్రాల్లో పేర్కొన్న నిబంధనలు అమలులో ఉన్నాయా?

అటవీ ప్రాతం కావటం తో అటవీ శాఖ అనుమతులు వున్నాయా?

కొండలు కేవలం రాళ్ల కుప్పలు కావు అవి స్థానిక పర్యావరణ వ్యవస్థకు పట్టుగొమ్మలు, ఉప్పలచిలుకలో జరుగుతున్న ఈ 'కొండల కొల్లగొట్టింపు'పై సమగ్ర విచారణ జరపకపోతే, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు మైనింగ్ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు..

# పద్మశాలి కుల బాంధవుల ప్రత్యేక సమావేశం



**విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణం పద్మశాలి కుల బాంధవులు అందరూగురువారం మార్కండేయ దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పాలకవర్గం కాల పరిమితి ముగిసినందున నూతన పాలకవర్గం ఏర్పాటు చేయుట నూతన పట్టణ యువజన సంఘం కార్యవర్గం ఏర్పాటు చేయుట గురించి హాజరైన కుల బాంధవుల సలహాలు, సూచనలు మేరకు అందరూ ఏకగ్రీవంగా క్రింది నిర్ణయాలు తీసుకోవడమైనది. అందులో భాగంగా చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, పట్టణ యువజన సంఘం ఎన్నికలు తేదీ 22-03-2026 ఆదివారం రోజున నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు,పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం ఓటర్ జాబితాలో గతంలో పేరు నమోదు చేసుకున్న వారు కాకుండా, నూతన సభ్యులను చేర్చుకోవాలని కూడా నిర్ణయం తీసుకున్నారు ఇందుకుగాను తేదీ 08-03-2026 నుండి తేదీ 14-03-2026 శనివారం వరకు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు మార్కండేయ దేవాలయంలో ఉన్న ప్రతినిధి వద్ద ఓటరుగా నమోదు చేసుకుని సభ్యత్వం తీసుకోవాలి. చొప్పదండి పట్టణ పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో సంఘాలలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు లిసంఘాల పాత ఓటర్ల జాబితా తేదీ 07-03-2026 నుండి మార్కండేయ దేవాలయంలో ప్రదర్శింప చేస్తున్నామని తెలిపారు చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘాల ఎన్నికల షెడ్యూలు అతి త్వరలో తేదీల వారిగా ప్రకటిస్తామని సమావేశంలో పాల్గొన్న ఇప్పనపల్లి సాంబయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు దండె రాజయ్య అధ్యక్షులు పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం-చొప్పదండి వారు తెలిపారు

# పినపాకలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'పై సమావేశం





**విజేత,,పినపాక :** పినపాక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ అధికారి తాతారావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు 99 రోజుల యాక్షన్ ప్లాన్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ఐదు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచు లు ఎన్నికైన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కార్యక్రమం అమలు విధానం, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ గోపాల కృష్ణ, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గ భవాని, ఏఈ వేణుగోపాల్, సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఏపీవో వీరభద్ర స్వామి, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. .

# పినపాకలో ప్రమాదకరంగా మారిన మూలమలుపు



**విజేత,,పినపాక :** పినపాక మండలం పినపాక--కరకగూడెం ప్రధాన రహదారిపై ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా పినపాక మండల కేంద్రం ఊరు చివర ఉన్న మూలమలుపు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి వంకరగా ఉండడం, వాహనాలు వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారి వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లేదా రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలిపారు. ప్రతిరోజూ ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ మూలమలుపు మరింత ప్రమాదకరంగా మారుతోందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రహదారి వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



# మట్టి మాఫియా 'మాయాజాలం'







**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి :** జిల్లా బ్యూరో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు మట్టి మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ముఖ్యంగా తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగులను, చిన్న తాడేపల్లి, జగ్గన్నపేట, వీరంపాలెం వంటి గ్రామాల్లో అక్రమ తవ్వకాలు పరాకాష్టకు చేరుకున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా భూమిలో తవ్వకాలు జరపాలంటే ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్ (1966) ప్రకారం మైనింగ్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి. ప్రతి క్యూబిక్ మీటర్ మట్టికి నిర్ణీత సీనరేజ్ ఫీజు, జిల్లా ఖనిజ ఫౌండేషన్ నిధులను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. కానీ తాడేపల్లిగూడెం పరిసరాల్లో రాత్రి సమయాల్లో యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాతో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయం అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తోంది. ?నిబంధనల ప్రకారం మట్టి తరలింపునకు 'వే బిల్లు లు' ఉండాలి. కానీ ఇక్కడ ఎటువంటి పత్రాలు లేకుండానే వందలాది ట్రాక్టర్లు, లారీలు ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ భూసంరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ భూముల్లో అనధికారిక తవ్వకాలు జరపడం శిక్షార్హమైన నేరం. అయినప్పటికీ, రెవెన్యూ, మైనింగ్ శాఖల మధ్య సమన్వయ లోపం మాఫియాకు వరంగా మారింది. ముఖ్యంగా ఎర్ర కాలువ పరివాహక ప్రాంతాల్లో, చెరువు గట్ల వెంబడి నిబంధనలకు విరుద్ధంగా 10 నుండి 15 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరపడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ఇది పర్యావరణ పరిరక్షణ చట్టం ఉల్లంఘన కిందకు వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం కొన్ని ప్రాంతాల్లో దాడులు నిర్వహించి భారీ జరిమానాలు విధించి నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదు. రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఉండాలన్న నిబంధనను తుంగలో తొక్కుతున్నారు. రాజకీయ అండదండలతో అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వల్ల, క్షేత్రస్థాయి సిబ్బంది తనిఖీలకు వెళ్లడానికి వెనుకాడటం గమనార్హం. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పదే పదే ఉల్లంఘనలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని, ఆధునిక డ్రోన్ టెక్నాలజీతో నిరంతర నిఘా ఉంచాలని, లేనిపక్షంలో భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలు లేని ఎడారిని మిగిల్చిన వారమవుతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు



**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సత్తుపల్లి లయన్స్ క్లబ్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ మేధ సహకారం తో జరిగిన వైద్య శిబిరంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు, షుగరు, బీపీ పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి సీ ఐ శ్రీహరి అద్వర్యం లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్, లయన్స్ క్లబ్, ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వర రావు, ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, గోగడ రవి కుమార్,మురళి, శ్రీనివాసరావు, రత్నాకర్ , కాకతీయ నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర లో యూనివర్సల్డ్ హ్యాండ్ రైటింగ్ పోటీలు



**విజేత నల్లజర్ల ;** నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో యూనివర్సల్ హ్యాండ్ రైటింగ్ ఆధ్వర్యంలో లుసిడా హ్యాండ్‌రైటింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఫౌండర్ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థుల్లో అందమైన హ్యాండ్‌రైటింగ్ అలవాటు పెంపొందించడం, ఏకాగ్రత మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలైన విద్యార్థులకు ప్రముఖ సినీ నటుడు మొల్లేటి బాలాజీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మొల్లేటి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి హ్యాండ్‌రైటింగ్ అలవాటు చేసుకుంటే విద్యలో మరింత ప్రతిభ కనబరచగలరని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రతిభావికాస కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# గడువులోగా పాస్ పుస్తకాలు పంపిణీ

**జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

**పొరపాట్లకు తావివ్వద్దు**

**క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ**

**ఆకుతీగపాడులో భూ రికార్డుల పరిశీలన**

**అధికారులకు కీలక ఆదేశాలు**



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** రైతుల భూ రికార్డుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టాదార్ పాసు పుస్తకాల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెంటపాడు మండలం ఆకుతీగలపాడు పంచాయతీని గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, రెవెన్యూ రికార్డులను తనిఖీ చేశారు. ఏప్రిల్ లో రైతులకు పంపిణీ చేయాల్సిన పట్టాదార్ పాసు పుస్తకాల్లోని వివరాలను ఆయన పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన భూమి వివరాలు, రీ-సర్వే డేటా, ఆధార్ సీడింగ్, పంటల నమోదు మరియు వారసత్వ మార్పులు (మ్యుటేషన్లు) వంటి అంశాలను క్షేత్రస్థాయిలో సరిపోల్చారు. వివరాల్లో ఎటువంటి తేడాలు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం:**

"భూ పరిరక్షణలో పట్టాదార్ పాసు పుస్తకం అత్యంత కీలకమైన పత్రం. రైతులకు రుణాలు, పంట భీమా, ప్రభుత్వ సబ్సిడీలు అందాలంటే భూ రికార్డులు సక్రమంగా ఉండాలి" అని జేసీ పేర్కొన్నారు. రైతులు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, రెవెన్యూ, సర్వే, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి రైతుకు సమయానికి పాసు పుస్తకాలు అందజేయాలని సూచించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో, తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సీతారత్నం, మండల సర్వే అధికారి దీప్తి లాస్య, విఆర్వో లవకుమార్, వీఆర్ఏ సాయి రాం రైతులు పాల్గొన్నారు

# డాలీ పాప మృతి బాధాకరం : మాజీ మంత్రి విడదల రజిని



**విజేత చిలకలూరిపేట :** ఏఎంజి ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) మృతి పట్ల మాజీ మంత్రి విడదల రజిని తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గురువారం పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్‌లో ఉన్న నిరీక్షణ హోమ్‌లో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. డాలీ పాప మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అటెండెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షు డిగా"ప్రసాద్'



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పశుసంవర్ధక శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అటెండెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పడమర విప్పర్రు హెచ్ ఏ జి. ప్రసాదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 1వ తేదీన విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సమావేశంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో సుదీర్ఘకాలం పాటు రైతులకు సేవలందిస్తున్న తాత్కాలిక ఉద్యోగులుగా ఉన్న తమను క్రమబద్ధీకరించాలని త్వరలో సీఎం చంద్రబాబు నాయుడు, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్న నాయుడు ను కలిసి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. తమకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పదవి రావడానికి కారణమైన పశ్చిమగోదావరి జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ మద్దాల సుబ్బారావు కు ధన్యవాదాలు తెలిపారు.

# వైసీపీలో చేరిన జనసైనికులు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** మండలంలోని పట్టే పాలెం కు చెందిన 100 మంది జనసైనికులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ రఘురామ్ నాయుడు వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో గ్రామంలో నెలకొన్న పరిస్థితులు వారు పడుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. గతంలో కొన్ని కారణాలు ఇబ్బందుల వల్ల వైయస్సార్సీపిని వీడి జనసేనలోకి వెళ్లాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ నాయుడు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

### వ్యవసాయ విస్తీర్ణాధికారి ఎం. నారాయణ



ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు పంటలో పసుపు పంటకు (Turmeric Crop) దుంప కుళ్లు, తాటాకు మచ్చ తెగులు ఆశిస్తోందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం. నారాయణ (AEO Narayana) పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని జంగం పార్డి (కే) తదితర గ్రామాల్లో పంటలు సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పసుపు పంట ఆకులపై అక్కడక్కడా పెద్ద మచ్చలు ఏర్పడడంతో పాటు ముదురు గోధుమ రంగులోని మచ్చల చుట్టూ పసుపు రంగు వలయం ఏర్పడుతుందన్నారు. రైతులు పసుపు పంటలు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పసుపు పంటలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ తెగుళ్ల నివారణకు మచ్చలు ఉన్న, ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలని పేర్కొన్నారు. లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండజిం లేదా 2.5 గ్రాముల మాంకోజెట్, 0.5 మి.లీ. సబ్బు నీరు లేదా ఒక గ్రామ్ థయోఫానేట్ మిథైల్ కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. ఇనుప ధాతు లోపం భూమిలో చౌడు, సున్నం, భాస్వరం ఎక్కువగా, సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న భూముల్లో ఇనుప ధాతులోపం కనిపిస్తుందన్నారు. దీనివల్ల ఆకులు తెల్లగా మారుతాయి. ఆకు పరిమాణం తగ్గి అంచుల కణజాలం దెబ్బతింటుంది. పంట చేతికొచ్చే సమయంలో దుంపలు, కొమ్ములు చిన్నవిగా తయారై నాణ్యత లోపిస్తుందని తెలిపారు. దీని నివారణకు మడిలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించడంతో పాటు లీటరు నీటిలో 5 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ లేదా 10 గ్రాముల అన్నభేది, ఒక గ్రాము నిమ్మ ఉప్పు కలిపి పైరుపై 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు రైతుల సోయా, పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ఆన్‌లైన్లో నమోదు చేశారు.

## బాత్‌రూమ్‌లో కూర్చొని రీల్స్ స్క్రోల్ చేస్తున్నారా?.. వెంటనే ఆపలేదో.. మీ బాడీ షెడ్డుకే!



సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఫోన్‌లకే అతుక్కుపోతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేదాకా.. సోషల్ మీడియా ప్రపంచంలోనే బ్రతికేస్తున్నారు. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. కానీ ఇలా ఎక్కువ సమయం బాత్రూమ్‌లో రీల్స్ చూస్తూ ఉడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. టెక్నాలజీ రోజురోజుకూ పెరుగుతోంది. మన జీవనశైలి కూడా అంతే. స్మార్ట్‌ఫోన్‌లు జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. ఈ అలవాటు చాలా మందికి రోజువారీ దినచర్యగా మారింది. ఇప్పుడు ఈ అలవాటు పెద్ద ప్రభావం చూపకపోయినా.. కాలక్రమేణా, తీవ్రమైన ఆరోగ్య పరిణామాలను కలిగిస్తుంది. ఇది మీ ప్రేగుల ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా హేమోరాయిడ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. టాయిలెట్‌లో మీరు ఫోన్‌ను ఉపయోగించడం వల్ల ఇంకా ఎలాంటి సమస్యలు వస్తాయో చూద్దాం.

ఎయిమ్స్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్‌లలో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి ప్రకారం.. టాయిలెట్‌లో కూర్చుని స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారికి హెమోరాయిడ్స్ వచ్చే అవకాశం 46% ఎక్కువగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు ప్రదాన కారణం ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడమే అంటున్నారు నిపుణులు. అధిక పీడనం వల్ల మలద్వారం, పురీషనాళంలోని సిరల్లో వాపు వస్తుందని.. ఇది మూలవ్యాధికి వచ్చే అవకాశాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఆహారం, వయస్సు, బరువు, శారీరక శ్రమ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా, టాయిలెట్‌లో కూర్చుని ఫోన్ ఉపయోగించడం వల్ల మూలవ్యాధి ప్రమాదంపై బలమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులలో దాదాపు 37 శాతం మంది ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం టాయిలెట్‌లో గడుపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఐదు నిమిషాలు అంతగా అనిపించకపోవచ్చు, కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల అనేక మన శరీరంలోని అనే భాగాలపై నిరంతరం ఒత్తిడి పడుతుంది. ఇది కాలక్రమేనా అలవాటుగా మారినప్పుడు, అది క్రమంగా పురీషనాళంలోని సిరలను బలహీనపరుస్తుంది. మలవిసర్జన సమయంలో ఒత్తిడికి గురికావడం అనేది మూలవ్యాధికి ఒక సాధారణ కారణమని మనని ఆయన చెబుతున్నారు. అలాగే, ఎక్కువసేపు టాయిలెట్‌లో కూర్చోవడం వల్ల రక్త ప్రసరణ దెబ్బతింటుంది, ముఖ్యంగా కాళ్లలో. డీప్ వెయిన్ థ్రాంబోసిస్ లేదా ఇప్పటికే ఉన్న ప్రసరణ సమస్యలు మరింత తీవ్రమవడానికి ఇది ఒక ప్రధాన అంశం. కాబట్టి మీరు బాత్రూంలో ఎక్కువ సమయం గడుపుతున్నట్టు అయితే వెంటనే ఈ అలావాటును మానుకోండి.

## వాషింగ్ మెషిన్ నుంచి దుర్వాసన వస్తుందా? ఖర్చు లేని చిట్కా..



వాషింగ్ మెషిన్ అనేది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగం. అయితే, కొన్నిసార్లు అందులో నుంచి వచ్చే దుర్వాసన మన దుస్తులకూ అంటుకుని ఇబ్బంది పెడుతుంది. దీనిని వదిలించుకోవడానికి చాలామంది రసాయన ఆధారిత క్లీనర్లను ఉపయోగిస్తారు. కానీ, మన ఇంట్లో దొరికే కేవలం రెండు సాధారణ వస్తువులతో ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. అవేంటో చూద్దాం.. నేడు చాలా ఇళ్లలో వాషింగ్ మెషిన్ ఒక ముఖ్యమైన వస్తువుగా మారిపోయింది. ప్రతి వారం 3-4 సార్లు దీనిని ఉపయోగిస్తాం. తరచుగా శుభ్రం చేయకపోతే లేదా వాడే నీరు శుభ్రంగా లేకపోతే దీనిలో దుర్వాసన వస్తుంది. ఆ వాసన దుస్తులకు కూడా అంటుకుంటుంది. ఈ పరిస్థితిని నివారించడానికి వాషింగ్ మెషిన్‌ను శుభ్రం చేయడం అవసరం. దీనికి ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన పని లేదు. కొన్ని సులభమైన చిట్కాలతో ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

**కావాల్సిన వస్తువులు:** పటిక 1 ముక్క, నిమ్మకాయ తొక్కలు 4, నీరు 2 లీటర్లు.

**తయారీ విధానం:**

ముందుగా, 2 లీటర్ల నీటిని బాగా మరిగించాలి. నీరు మరిగిన తర్వాత, పటికను పొడి చేసి అందులో కలపాలి. నిమ్మకాయ తొక్కలు కూడా అందులో వేయాలి. ఈ మిశ్రమాన్ని 15 నిమిషాల పాటు మరిగించాలి. నీరు సువాసన వస్తున్నప్పుడు స్టవ్ ఆపివేసి, 15 నిమిషాలు మూతపెట్టి అలాగే ఉంచాలి. ఆ తర్వాత, ఆ ద్రావణాన్ని డిటర్జెంట్ పోసే చోట, మిగిలిన దానిని వాషింగ్ మెషిన్ డ్రమ్ లోపల పోయాలి. డ్రమ్‌లో ఎలాంటి దుస్తులు ఉండకూడదు. మెషిన్‌ను 15-20 నిమిషాల పాటు నడిపించాలి. ఆ నీరు డ్రమ్‌లో ఉన్న మురికిని శుభ్రం చేస్తుంది. ఆ నీరు పూర్తిగా బయటకు వెళ్ళిన తర్వాత, మళ్ళీ 15 నిమిషాలు మంచి నీటితో మెషిన్‌ను నడిపించాలి. పూర్తయిన తర్వాత, మెషిన్‌ను ఆపివేసి, డోర్ తెరిచి గాలి తగిలేలా ఉంచాలి. డ్రమ్ ఆరిపోయిన తర్వాత, దుర్వాసన పూర్తిగా పోతుంది.

**ఈ టిప్స్ పాటించండి..**

వాషింగ్ మెషిన్ ఎక్కువ కాలం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. ప్రతి వాష్ తర్వాత మెషిన్ డోర్‌ను కాసేపు తెరిచి ఉంచాలి. దీనివల్ల లోపల తేమ ఆరిపోయి, దుర్వాసన రాకుండా ఉంటుంది.

## చికెన్ లేదా మటన్ త్వరగా ఉడికి, మెత్తగా టేస్టీగా ఉండాలంటే.. ఈ చిట్కాలను పాటించండి..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్ లకు చెందిన అనేక వంటకాలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇంట్లో లేదా బయట ఎక్కడైనా సరే నాన్ వెజ్ వంటకాలు కనిపిస్తే నోట్లో నీళ్లూరుతుంటాయి. వీటితోపాటు చేపలు, రొయ్యల వంటి ఆహారాలను ఇష్టంగా తినే వారు కూడా ఉంటారు. అయితే బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు చికెన్, మటన్ వంటివి ఎంతో మెత్తగా ఉంటాయి. కానీ ఇంట్లో మాత్రం వీటిని వండితే అంత మెత్తగా ఉండవు. నాన్ వెజ్‌కు చెందిన ముక్కలు ఎంత మెత్తగా ఉంటే అంత టేస్టీగా ఉంటాయి. చేపలు, రొయ్యలు వంటి వాటిని ఎక్కువగా ఉడికించాల్సిన పనిలేదు. కానీ చికెన్, మటన్‌లను మాత్రం ఎక్కువ సేపు ఉడికించాల్సి ఉంటుంది. అయినప్పటికీ అవి కొన్ని సందర్భాల్లో త్వరగా ఉడకవు. అయితే ఇలాంటి సమయంలో ఏం చేయాలి.. నాన్ వెజ్ వంటకాలు త్వరగా ఉడికేందుకు పాటించాల్సిన చిట్కాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**మారినేషన్..**

చాలా మంది చికెన్ లేదా మటన్‌ను తమకు నచ్చిన స్టైల్‌లో వండుతారు. ఎలా వండినా, ఎంత రుచిగా ఉన్నా ముక్కలు మెత్తగా ఉంటేనే తినాలనిపిస్తుంది. ఇందుకు గాను కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. చికెన్, మటన్ త్వరగా ఉడకాలంటే వాటిని కట్ చేసిన విధానంపై కూడా ఆధారపడి ఉంటుంది. కొందరు దుకాణదారులు కట్ చేసిన చికెన్ లేదా మటన్‌ను వండితే సుతిమెత్తగా ఉడుకుతాయి. కానీ కొన్ని అలా ఉండవు. కనుక చికెన్ లేదా మటన్‌ను కట్ చేసే విధానంపై కూడా వాటి మెత్తదనం, టేస్ట్ ఆధార పడి ఉంటాయి. మీకు చికెన్ లేదా మటన్‌ను ఇచ్చే దుకాణదారులు ఎలా కట్ చేస్తున్నారో చూడండి. దీంతో మీకు ఆ ముక్కలు ఎలా ఉడుకుతాయి అన్న అంశంపై అవగాహన వస్తుంది. అలాగే నాన్ వెజ్ వంటకాలను మారినేట్ చేయడం వల్ల వాటి మాంసం చాలా మృదువుగా మారుతుంది. అలాంటి మాంసం చాలా సులభంగా, త్వరగా ఉడుకుతుంది. పైగా టేస్టీగా కూడా ఉంటుంది. మారినేషన్‌కు వాడే పదార్థాల వల్ల మాంసం మెత్తగా మారి త్వరగా ఉడుకుతుంది. చికెన్ ను కనీసం 1 గంట పాటు, మటన్‌ను కనీసం 2 గంటల పాటు మారినేట్ చేసేలా చూడండి. దీంతో మెత్తని మాంసాన్ని ఆస్వాదించవచ్చు.

**సిట్రస్ ఆహారాలు..**

నాన్ వెజ్‌ను మారినేట్ చేసేందుకు గాను పెరుగు, మజ్జిగ, వెనిగర్, నిమ్మరసం వంటివి వాడవచ్చు. వీటిల్లో ఉండే యాసిడ్లు మాంసాన్ని మెత్తగా మారుస్తాయి. దీంతో మాంసం మెత్తగా ఉడుకుతుంది. మాంసం ఉడికేటప్పుడు అందులో పచ్చి బొప్పాయి, కివి, పైనాపిల్ వంటి వాటిని ముక్కలుగా కట్ చేసి వేయాలి. దీని వల్ల మాంసంలో ఉండే ప్రోటీన్లు సులభంగా విచ్ఛిన్నం అవుతాయి. అప్పుడు మాంసం త్వరగా ఉడుకుతుంది. అయితే వీటిని వేసిన తరువాత మాంసం ఉడకగానే వెంటనే ఆ ముక్కలను తీసేయాలి. లేదంటే మాంసం రుచి మారిపోతుంది. ఇక కొందరు వేపుడు వంటివి చేసేటప్పుడు మూతపెట్టకుండా నేరుగా వంట చేస్తారు. అలా చేయకూడదు. ముందుగా ముక్కలు బాగా ఉడికిన తరువాత వాటిని వేయించాల్సి ఉంటుంది. దీంతో ముక్కలు మెత్తగా ఉంటాయి. టేస్టీగా మారుతాయి.


**ఓవెన్ ఉంటే..**

సన్నని మంటపై పాత్రను ఉంచి దానిపై మూత పెట్టి మాంసాన్ని ఉడికించడం వల్ల కూడా మాంసం సుతిమెత్తగా మారుతుంది. మూత పెట్టి ఉడికించడం వల్ల ఆవిరి బయటకు పోదు. దీని వల్ల మాంసం త్వరగా ఉడుకుతుంది. టేస్టీగా కూడా ఉంటుంది. మీకు ఓవెన్ ఉంటే మాంసం చిదురు కాకుండా తగినంత ఉష్ణోగ్రతకు ఓవెన్ ను సెట్ చేసి మాంసాన్ని ఉడికించవచ్చు. దీని వల్ల కూడా మాంసం మెత్తగా మారుతుంది. అయితే సాధారణంగా చికెన్ త్వరగానే ఉడుకుతుంది. కానీ మటన్‌ను ఉడికించాలంటే చాలా బాగా కష్టపడాల్సి ఉంటుంది. అందువల్ల మటన్‌ను కొనేటప్పుడే లేత మటన్ ను ఎంచుకుంటే మంచిది. దీని వల్ల మటన్ త్వరగా ఉడకడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. సులభంగా మారినేట్ అవుతుంది. హోటల్స్‌లో భారీ ఎత్తున పాత్రలను పెట్టి పెద్ద మంటతో ఉడికిస్తారు కనుక సహజంగానే మాంసం త్వరగా ఉడుకుతుంది. కానీ ఇళ్లలో వండితే మాత్రం మాంసం త్వరగా ఉడకాలన్నా, మెత్తగా మారాలన్నా ఆయా చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

## జీవితానికి వన్నెలద్దుదాం







జీవితం రంగురంగుల హరివిల్లులా ఉండాలని అందరూ కోరుకుంటారు. అయితే ఆ రంగులు మన మనసుపైనే కాదు జీవితం మీద కూడా ప్రభావం చూపిస్తాయంటే నమ్ముతారా? అవును, వివిధ వర్ణాలు మన వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, ఆనందాన్ని మారుస్తాయి. దీనికి సంబంధించి ఎన్నో శాస్త్రీయ పరిశోధనలు, అధ్యయనాలు జరిగాయి. అవన్నీ కూడా రంగులు మన జీవితాన్ని ప్రభావితం చేస్తాయని తేల్చాయి. క్రోమో థెరపీ (కలర్ థెరపీ)తో మనిషిలో మార్పులు వస్తాయని నిపుణులు చెప్తున్నారు.

**కలర్ ఎఫెక్ట్..**

లివింగ్ స్పేస్: ఇల్లు, ఆఫీసు, పబ్లిక్ ప్రదేశాల్లో ఎక్కడైనా మనం ప్రశాంతతనే కోరుకుంటాం. అందువల్ల ఆయా ప్రదేశాల్లో నీలి రంగు, ఆకుపచ్చ రంగులు ఉంటే మనసుకు హాయిగా, ఉత్సాహంగా ఉంటుందట. భోజనం చేసే చోట మాత్రం ముచ్చట్లు పెడుతుంటాం! అక్కడ ఎరుపు, నారింజ రంగులు ఉండాలని నిపుణుల మాట. వెల్ బియింగ్: కొన్నిరకాల రంగులు మనలోని సృజనాత్మకతను వెలికితీస్తాయి. అందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది పసుపు రంగు. అలాగే సోషలైజేషన్‌ను ప్రోత్సహించే క్రమంలో నారింజ రంగు ఉపయోగపడుతుందట. చదువుకునే చోట, వ్యాపార లావాదేవీలు నిర్వహించే గదిలో నీలి, ఆకుపచ్చ రంగులు పాజిటివ్ వైబ్రేషన్స్‌ను కలిగిస్తాయని పరిశోధనల్లో తేలింది. దుస్తుల్లోనూ దోస్తీ: మనసుకు నచ్చిన రంగు దుస్తులనే చాలావరకు ఎంపిక చేసుకుంటాం. అలాకాకుండా రంగుల ప్రాముఖ్యాన్ని తెలుసుకుని వేసుకుంటే, కచ్చితంగా వ్యక్తిత్వంలో మార్పు వస్తుందని నిపుణులు చెప్తున్నారు. అంతేకాదు ముదురు రంగులు కాకుండా.. కూల్ కలర్స్ ఎంపిక చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

**వ్యక్తిత్వంపై ప్రభావం**

ఎరుపు, నారింజ, పసుపు: ఈ కలర్స్ ఉత్సాహాన్ని కలిగిస్తాయి. మనలో ప్రేరణశక్తిని పెంచుతాయి. కానీ కొన్ని సందర్భాల్లో ఒత్తిడి, ఆకస్మిక ఆందోళనకు కూడా దారి తీస్తాయట. నీలి, ఆకుపచ్చ: ఈ రంగులు భావోద్వేగాలను స్థిరీకరిస్తాయి. ఏకాగ్ర చిత్తాన్ని కలిగిస్తాయి. మనసును ప్రశాంతపరుస్తాయి. చాలాసార్లు ఈ రంగులు అంగీకారాన్ని తెలియజేస్తాయట. నలుపు, బూడిద, గోధుమ: ఈ వన్నెలను గంభీరతకు చిహ్నంగా చెబుతారు. ఈ తరహా రంగు దుస్తులు ఎక్కువగా ధరించేవాళ్లు అంతర్ముఖంగా ఉంటారని నిపుణుల మాట. అయితే, బూడిద, గోధుమ రంగులు వేసుకున్నప్పుడు ఎదుటివ్యక్తుల నుంచి అనుకూల ప్రతిస్పందనలు వస్తాయట. ఊదా: ఈ వర్ణం ఊహ, ఆధ్యాత్మికతకు సంబంధించినదిగా చెప్తారు. కానీ ఈ రంగును ఎక్కువగా ఉపయోగించే ఆ వ్యక్తులు మానసికంగా అసౌకర్యంగా ఉన్నట్లుగా కొన్ని అధ్యయనాలు తేల్చాయి.

**క్రోమోథెరపీ..**

ఈ కలర్ థెరపీలో కొన్నిరకాల రంగులు ఉపయోగించి మానసిక ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమిని తగ్గిస్తారు. దానికోసం లైట్, డెకర్, క్లాథింగ్‌లో నీలిరంగు, ఆకుపచ్చ రంగులను ఉపయోగిస్తారు. నీలిరంగు వేరేచోట్ల ప్రయోజనాలు అందించినా, స్మార్ట్ ఫోన్ల విషయంలో కీడు చేస్తుంది. స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్‌ను తగ్గించుకుంటే నిద్రలేమి సమస్య తగ్గుతుంది. దీన్ని అధిగమించడానికి స్క్రీన్ టైమ్ తగ్గించడంతోపాటు బ్లూలైట్ ఫిల్టర్లు వాడటం మంచిది. ఆకుపచ్చ, నీలిరంగులు ఆందోళనను తగ్గిస్తాయి. వాకింగ్, ఫారెస్ట్ ట్రెక్కింగ్, నేచర్ బాత్ థెరపీలోనూ ఈ రంగులను ఉపయోగిస్తుంటారు.

## ఆంధ్రలో నీరాజనాలు.. తెలంగాణలో నిందలు!



పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి దాదాపు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్తూరు జిల్లా కుప్పంలోని పరమసముద్రం చెరువును కృష్ణా జలాలతో నింపుతున్న వీడియోలను ఇటీవల చూసినప్పుడు మనసుకు ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది. ఏ రైతుకైనా లేదా వ్యవసాయంతో అనుబంధమున్న ఎవరికైనా సరే ఈ దృశ్యాలు అమితానందాన్నిస్తాయి. అంతేకాదు, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదనే భరోసా కలిగిస్తాయి. ప్రాంతంతో సంబంధం లేకుండా తెలంగాణ సరిహద్దుల నుంచి తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో బీడువారిన గ్రామాల్లోని చెరువులను నింపుతూ నీళ్లు ఇంత దూరం ప్రయాణించడం ఒక మధుర ఘట్టమనే చెప్పాలి. ఈ ప్రయాణంలో కృష్ణా జలాలు మార్గమధ్యంలో అనేక జలాశయాలను నింపుతూ, కరువు ప్రభావిత రాయలసీమకు జీవం పోస్తాయి. భారతదేశ సైన్స్, టెక్నాలజీ రంగాలు, ప్రపంచ దౌత్యపరంగా గణనీయమైన పురోగతి సాధిస్తున్న ప్రస్తుత రోజుల్లోనూ వ్యవసాయానికి నీళ్లను అందించడం సాధ్యంకాని కలగానే మిగిలిపోయింది. అంతేకాదు, రైతులను పాలకులు ప్రకృతి అస్థిరతలకు వదిలేశారు. అయితే గత రెండు మూడు దశాబ్దాలను పరిశీలిస్తే, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నీటిని ఉపయోగించడం లేదా మళ్లించడంలో గణనీయమైన పురోగతి కనిపిస్తున్నది. తెలంగాణలో నీటిపారుదల రంగాభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ చర్యలు ఆలస్యంగా రాష్ట్ర విభజన తర్వాత ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ, 2014-2023 మధ్యకాలంలో వేగం పుంజుకోవడమే కాదుబీ గోదావరి, కృష్ణా నీటిని గొప్పగా ఉపయోగించడంలో అత్యద్భుతమైన ఫలితాలను సాధించారు.

నీటిపారుదలరంగంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలకు సంబంధించిన లెక్కల గురించి కాదు ఈ వ్యాసం. సోషల్ మీడియా, ప్రధాన తెలుగు మీడియా (ప్రింట్, ఎలక్ట్రానిక్) సహాయంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని నీటిపారుదల పథకాలపై వ్యాప్తి చేసిన, చేస్తున్న విరుద్ధమైన కథనాల గురించి వివరించి చెప్పడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. తెలంగాణలోని రైతులు, పరిశీలకుల మెదళ్లలో శాశ్వతంగా నిలిచిపోయేవి ఈ విరుద్ధ కథనాలే. ఉదాహరణకు కృష్ణా నీళ్లతో కుప్పం ప్రాంతంలోని చెరువులను నింపడం పట్ల ఏపీలో విజయోత్సవాలు చేసుకున్నారు. దీనిపై విస్తృత ప్రచారం జరిగింది. రైతుల్లో ఉత్సాహం, అక్కడి అధికార పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని కలిగించింది ఈ ఘటన. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వార్త ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికే పరిమితమైంది. తెలంగాణ రైతులు, ముఖ్యంగా ప్రజలకు ఈ విషయం గురించి కనీస అవగాహన కూడా లేదు. తెలంగాణ వార్తాపత్రికల్లో ఈ వార్తను ప్రచురించకపోవడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ దృశ్యాలను చూపించకపోవడమే అందుకు కారణం. దీని వెనుక తెలంగాణ ప్రజలకు తెలియని పలు కారణాలున్నాయి. ఇందుకు విరుద్ధంగా 2023కు ముందు తెలంగాణలో ఇలాంటి అద్భుతమైన మైలురాళ్ల గురించిన వార్తలు ఈర్ష్యతోనూ, సాధ్యాసాధ్యాలపై అనుమానాలతోనూ, అసలు ఇలాంటివి అవసరమా? అనే సందేహాలతోనూ ప్రచురితమయ్యాయి. సాగునీళ్లు అన్ని ప్రాంతాల రైతులకు జీవనాడి అయినప్పుడు ఏపీలో ఎందుకు 'జలహారతి' ఇస్తూ ఉత్సవాలు చేసుకుంటున్నారు? తెలంగాణలో ఎందుకు నిందలు వేస్తున్నారు? వ్యయం-ప్రయోజనాల విశ్లేషణ, విద్యుత్ భారం, నదీ బేసిన్ల వెలుపల నీటిని మళ్లించడం, సంబంధిత చట్టాలు లాంటి ప్రశ్నలను ఏపీ విషయంలో చాలా అరుదుగా లేవనెత్తుతారు. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం రైతుల ప్రయోజనాలను విస్మరించేందుకు కూడా సాహసిస్తున్నారు. అధికారంలో ఉన్నవారిపై ఆరోపణలు చేయడం, సర్కారుపై నిందలు వేయడం మొదలుకొని వాతావరణ మార్పుల వరకు వివిధ రకాల కథనాలను ఎలాంటి తడబాటు లేకుండా వ్యాప్తి చేస్తున్నారు.

తెలంగాణలో మీడియా కథనాల్లో సాగు విస్తీర్ణం, వరి సాగు వల్ల కార్బన్ ఉద్గారాల విడుదల గురించిన ఆందోళనలు, ఎకరం పంట పండించేందుకు అధిక సాగునీటి ఖర్చు, నీళ్లను ఎత్తిపోసేందుకు అత్యధిక విద్యుత్తు వ్యయం లాంటి అంశాలే ఎక్కువగా కనిపిస్తాయి. ఈ కథనాలు చివరికి వరిపై ఎక్కువ నీళ్లను వాడే పంటగా ముద్రవేసేంత వరకు, వరి సాగును తగ్గించాలని సూచించేంత వరకు వెళ్లాయి రాష్ట్ర విభజన జరగకపోయి ఉంటే, తెలంగాణ రైతులకు వ్యవసాయం చేయడం తెలియదని, అందువల్ల వారికి సాగునీరు అవసరం లేదని సూచించే స్థాయికీ ఈ కథనాలు వెళ్లేవి. కానీ, వాస్తవానికి ఐదేండ్లలోనే వడ్ల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లిన తెలంగాణ రైతుల సామర్థ్యాన్ని ఈ ప్రపంచం చూసింది. నిజానికి తెలంగాణ రైతులు వరి సాగు చేయకుండా నిరుత్సాహపరచాలని కొంతమంది మేధావులుగా చెప్పుకొనేవారు ప్రయత్నించారు. డయాబెటిస్ కారణంగా ప్రజలు అన్నం తినడం లేదని, అందువల్ల తెలంగాణ రైతులకు సాగునీరు అందించే ప్రయత్నాలు అనవసరమని ప్రచారం చేశారు. ప్రధాన మీడియా సంస్థల మద్దతు ఉంటే ఎలాంటి నెరేటివ్‌ను అయినా సులువుగా ప్రచారం చేయవచ్చని అనడానికి ఇదే నిదర్శనం. పండించిన ధాన్యాన్ని పూర్తిగా వినియోగించే ఇతర మార్గాలను ప్రభుత్వం వెతకాలే తప్ప, వరి సాగు చేయవద్దని చెప్తారా? అని తెలంగాణ రైతులు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. పప్పు, కూరగాయలు, పండ్ల వంటి పంటలకూ వరికి ఇచ్చినట్టే మద్దతిస్తే, రైతులు ఇతర పంటలు పండించేందుకు సంకోచించరు.

ఇక అసలు విషయానికి వస్తే, ఏపీలో సాగునీటి కోసం అక్కడి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, తొలి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మధ్య వ్యత్యాసాలేమీ లేవు. ఈ రెండు రాష్ట్రాలు కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లను తీసుకెళ్లేందుకు కష్టపడుతున్నాయి. అయితే, ఈ సారూప్యత ఇక్కడితోనే ముగుస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతులు మూడు కీలకమైన అంశాలను లేవనెత్తుతున్నారు. మొదటిది, తమ రాష్ట్రంలోని ప్రాజెక్టుల కోసం శ్రీశైలం జలాశయం నుంచి 'వరద లేదా మిగులు' జలాలను ఉపయోగిస్తున్నామని ఏపీ చెప్తున్నది. కానీ, తెలంగాణ రైతులు ఈ వాదనను ఖండిస్తున్నారు.

# జస్ట్ 3 వేలు పెట్టుబడి.. ఈ పంటతో లక్ష కొల్లగొట్టొచ్చు..



రైతు పండించే కొన్ని పంటలు వారికి విపరీతంగా కలిసి వస్తాయి, మరి కొన్ని పంటలు మధ్యలోనే పోతాయి. అయితే, అన్నింటి కంటే ఈ పంట వెయ్యి రెట్లు బెటర్. మీరు ఈ పంటకు జస్ట్ రూ. 3 వేలు పెడితే ఎకరాకు లక్ష వరకు ఆదాయం వస్తుంది. అయితే, ఇదేలా పండించాలో ఇక్కడ చూడండి.. రైతు పండించే అన్ని పంటలు వారికీ కలిసి రావు. అయితే, కొన్ని మాత్రం పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వస్తాయి. అధిక లాభాలు వచ్చేలా చేస్తాయి. జనుము పంట గురించి అందరికి తెలిసే ఉంటుంది. అయితే, దీనికి ఎక్కువ డబ్బులు పెట్టాల్సిన అవసరం లేదు. మీరు మూడు వేలు పెట్టి కేజీ విత్తనాలు కొంటే మీకు ఎకరాకు రూ. 80 వేల నుంచి లక్ష వరకు ఆదాయం వస్తుంది.

**ఈ పంటను ఎలా పండించాలంటే?**

వరి పంటను పండించే సమయంలోనే దీని విత్తనాలను వేసుకోవాలి. అంటే ఖరీఫ్ పంటల సమయంలో సీడ్స్ ను వేస్తే మంచి ఫలితం ఉంటుంది. తర్వాత వేసుకుంటే దిగుబడి రాదు. వరి పంటను కోసిన తర్వాత , 10 రోజుల తర్వాత జనుము సీడ్స్ మొలకెత్తుతాయి. మన దగ్గర ముందే వీటి విత్తనాలు ఉంటే ఒక్క రూపాయి కూడా వీటికి పెట్టాల్సిన అవసరం లేదు. రైతులకు కాసులు వర్షం కురుస్తుంది. ఈ పంటను వేసిన రైతులు ఎక్కడా కూడా నష్ట పోలేదు. కొన్ని చోట్ల రైతులు ఖరీఫ్ పంట వేసిన తర్వాత ఈ జనుము పంటను సాగు చేస్తారు. ఇక ఇప్పుడు ఇది కొన్ని ప్రదేశాల్లో పూతదశలో ఉంది. ఎలాంటి పెట్టుబడి లేకుండా మందుల అవసరం కూడా లేకుండా ఇది మంచిగా పండుతుంది. మీరు విత్తనాల కోసం రూ. 3 వేలు పెడితే పంట రేట్ ను బట్టి ఎకరాకు లక్ష వరకు ఆదాయం వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇప్పుడు మార్కెట్లో కిలో జనుము రూ. 60 నుండి రూ.100 వరకు అమ్ముతున్నారు. మినప, కంది సాగు కన్నా కూడా జనుము సాగు చాలా మంచిది. మినప, మిరప మొక్కలు పూతలోనే దెబ్బతింటాయి. దీనికి అలాంటి బాధలు ఏం ఉండవు. ఈ జనుము పంటకు తెగులు కూడా రాదు. అన్ని పంటల కంటే జనుము పంటకి అధిక లాభాలు వస్తాయని రైతులు చెబుతున్నారు.

# వెండి మీద కూడా మీరు లోన్ తీసుకోవచ్చు..? నిబంధనలు ఏంటంటే..?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెండిపై రుణాలకు అనుమతించింది. వచ్చే ఏప్రిల్ నుంచి బ్యాంకులు, చీదీఖీజలు వెండి ఆభరణాలు, నాణేలపై రుణాలు ఇవ్వవచ్చు. గరిష్ట పరిమితులు, లోన్ టు వాల్యూ నిష్పత్తి ఉంటాయి. లోన్ తీర్చిన తర్వాత 7 పని దినాల్లోపు తనఖా తిరిగి ఇవ్వకపోతే, రోజుకు రూ.5 వేలు పరిహారం చెల్లించాలి. బంగారంపై లోన్ గురించి చాలా మందికి తెలిసినా, వెండిపై కూడా రుణం తీసుకోవచ్చా అన్నది చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక కీలక నిర్ణయం తీసుకుంటూ వెండిపై రుణాలు ఇచ్చేందుకు అనుమతిస్తూ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ నిబంధనలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి.

**ఎవరు రుణాలు అందిస్తారు?**

ఆర్‌బీఐ స్పష్టం చేసిన వివరాల ప్రకారం, అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (చీదీఖీజలు) ఇకపై బంగారంతో పాటు వెండిపై కూడా రుణాలు ఇవ్వడానికి అనుమతి కలిగి ఉంటాయి.

**ఎవరు రుణం పొందగలరు? దేనిపై రుణం ఇస్తారు?**

ముడి లోహాలు (గనుల నుంచి తీసినవి), బులియన్ వెండి లేదా బులియన్ బంగారం, గోల్డ్/సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లపై రుణాలు ఇవ్వరు. అలాగే, ఇతరులు తనఖా పెట్టిన లోహాలను తిరిగి తనఖా పెట్టి రుణం పొందలేరు. ప్రజలు తమ వద్ద ఉన్న బంగారం లేదా వెండి ఆభరణాలు, నాణేలు వంటి వాటిపై మాత్రమే స్వల్పకాలిక ఆర్థిక అవసరాల కోసం రుణం పొందవచ్చు.


**తాకట్టు పరిమితులు:**

ఆర్‌బీఐ తనఖా పెట్టగల బంగారం, వెండికి గరిష్ట పరిమితులను నిర్ణయించింది. బంగారు ఆభరణాలు గరిష్టంగా 1 కేజీ. వెండి ఆభరణాలు: గరిష్టంగా 10 కేజీలు. బంగారు నాణేలు: 50 గ్రాముల వరకు. వెండి నాణేలు 500 గ్రాముల వరకు తాకట్టు పెట్టవచ్చు. రుణ విలువ అంచనా (ాుఎ): లోన్ టు వాల్యూ (ాుఎ) నిష్పత్తిని ఆర్‌బీఐ నిర్ణయించింది. ఇది ప్రతి వంద రూపాయల విలువైన బంగారం లేదా వెండిపై ఎంత రుణం లభిస్తుందో తెలియజేస్తుంది. బంగారం లేదా వెండి విలువను నిర్ధారించడానికి రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. వాటిలో ఏది తక్కువగా ఉంటే దానిపై విలువను లెక్కిస్తారు. 1. గత 30 రోజుల సగటు ముగింపు ధర. 2. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (IBJA) లేదా SEBI రెగ్యులేటెడ్ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ప్రకటించిన ముందు రోజు ముగింపు ధర. ఈ అంచనాలో లోహపు నికర విలువ మాత్రమే లెక్కిస్తారు, రత్నాలు, రాళ్ల విలువను పరిగణనలోకి తీసుకోరు. ఈ వాల్యుయేషన్ ప్రక్రియ దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండాలని ఆర్‌బీఐ సూచించింది వినియోగదారుల రక్షణ -- పరిహారం: రుణం తీర్చిన తర్వాత, బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు తనఖా పెట్టిన ఆభరణాలను 7 పని దినాల్లోపు తిరిగి ఇవ్వాలి. ఒకవేళ ఆ గడువులోగా తిరిగి ఇవ్వలేకపోతే, ఆ సంస్థ కస్టమర్‌కు రోజుకు రూ.5,000 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

**డిఫాల్ట్ అయినప్పుడు చర్యలు:**

వినియోగదారుడు రుణం తిరిగి చెల్లించడంలో విఫలమైతే, తనఖా పెట్టిన బంగారం లేదా వెండిని వేలం వేసే హక్కు సంస్థలకు ఉంటుంది. అయితే, వేలం వేయడానికి ముందు వినియోగదారుడికి నోటీసు ఇవ్వాలి. ఒకవేళ వినియోగదారుడిని సంప్రదించడం సాధ్యం కాకపోతే, ఒక పబ్లిక్ నోటీసు జారీ చేసి, ఒక నెల రోజుల పాటు వేచి ఉన్న తర్వాతనే వేలం ప్రక్రియను ప్రారంభించాలి. మొత్తంగా, బంగారం లాగే వెండిపై కూడా రుణాలు పొందే సదుపాయం చిన్న ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ప్రజలకు ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని అందిస్తుంది.

# పీఎం కిసాన్‌లో రైతుల పేర్లను తొలగిస్తున్న కేంద్రం.. 22వ విడత ఆలస్యం అందుకేనా?



మీ భూమి యాజమాన్య వివరాలను రాష్ట్ర అధికారులు సరిగ్గా నవీకరించి, ధృవీకరించాలి. అలాగే భూ రికార్డుల్లో మీ పేరు కనిపించకపోతే భూ పత్రాలతో స్థానిక తహసీల్దార్ లేదా వ్యవసాయ కార్యాలయానికి వెళ్లండి. ఫిబ్రవరి 1, 2019 తర్వాత భూమి కొనుగోలు చేసిన రైతులను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు.. పీఎం కిసాన్ 22వ విడత రావాల్సి ఉంది. గత ట్రెండ్స్ ప్రకారం చూస్తే రైతులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. గత ఏడు సంవత్సరాల నమూనా ఏదైనా ఉంటే, ప్రభుత్వం 2026 మార్చి మొదటి లేదా రెండవ వారంలో తదుపరి విడత రూ.2,000 ప్రకటించి క్రెడిట్ చేయవచ్చు. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (ఐదీు) ద్వారా ప్రతి ఒక్కరికీ రూ.2,000 చొప్పున మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ.6,000 అందుకుంటారు. ఫిబ్రవరి 24, 2019న ప్రారంభించినప్పటి నుండి ప్రభుత్వం 21 వాయిదాలను విడుదల చేసింది.

చారిత్రక డేటాను పరిశీలిస్తే..ప్రతి సంవత్సరం మొదటి విడత సాధారణంగా జనవరి లేదా ఫిబ్రవరిలో జమ అవుతుంది.

మొదటి విడత సంవత్సరాలుగా ఈ కింది విధంగా విడుదల చేశారు:

2019 (ప్రారంభ సంవత్సరం) ఫిబ్రవరి 24, 2019

2020 (డిసెంబర్-మార్చి చక్రం) జనవరి 2, 2020

2021 (డిసెంబర్-మార్చి) డిసెంబర్ 25, 2021

2022 (డిసెంబర్-మార్చి) జనవరి 1, 2022

2023 (డిసెంబర్-మార్చి) ఫిబ్రవరి 27, 2023

# ఈ పంట సాగుతో రూ. 3 లక్షల ఆదాయం.. సాగు విధానం ఎలా?



కొన్ని పంటలను సాగు చేయడం ద్వారా మంచి రాబడి పొందవచ్చు. బిజినెస్‌లో రాణించాలంటే రకరకాల షాపులు పెట్టడమే కాదు.. పంటల సాగు ద్వారా కూడా లక్షల రూపాయలను సంపాదించవచ్చు. ఈ పంట సాగుతో ఏకంగా 2 లక్షల నుంచి 3 లక్షల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు.. బెండకాయ పంటలో మంచి రాబడిని పొందవచ్చు. ఈ కూరగాయలను పండించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని ఇంటి అవసరాలకు, మంచి వ్యాపారంగా ఉపయోగించవచ్చు. బెండకాయ సాగు ద్వారా మీరు వంద రెట్లు దిగుబడి, డబ్బును ఎలా సంపాదించవచ్చో చూద్దాం..

**ఓక్రా ఎలా పెంచాలి?**

భారతదేశంలో ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు జూన్-జూలై, అక్టోబర్-నవంబర్ వరకు బెండకాయను సాగు చేస్తారు. దీనిలో ఉత్తమ రకాలను ఎంచుకోవడం వల్ల సాగు సులభతరం అవుతుంది. మీరు పూసా సవాని, పూసా మఖ్మాలి, IARI సెలక్షన్ 2, కిరణ్, సల్కీర్తి, అర్కా అనామిక, అరుణ, సుస్థిర మొదలైన రకాలను ఎంచుకోవచ్చు. ఇది విత్తినప్పటి నుండి పంట కోతకు 90 నుండి 100 రోజులు పట్టే కూరగాయ. నాటడానికి ముందు విత్తనాలను 20% సూడోమోనాస్ ద్రావణంలో కొంతకాలం నానబెట్టడం వల్ల వ్యాధి రాకుండా నిరోధించవచ్చు. ఇదేంది మావ సీన్ రివర్స్ అయ్యింది.. ఈమె ప్లాన్ అట్టర్‌ప్లాప్.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..! విత్తనాలు విత్తేటప్పుడు ఒక అంగుళం లోతులో గుంత తవ్వి, ప్రతి మొక్కకు 12 నుండి 18 అంగుళాల దూరం ఉంచండి. నాట్లు వేస్తుంటే మొలకలను ఒకటి నుండి రెండు అడుగుల దూరం ఉంచండి. గ్రో బ్యాగుల్లో పెంచుతుంటే సంచికి ఒక మొక్కను పెంచడం మంచిది. సాగు కోసం మంచి సూర్యకాంతి, నీరు వచ్చే ప్రదేశాన్ని ఎంచుకోవాలి. విత్తనాలు నాటిన గుంతలో ఆవు పేడ పొడి, ఎముకల పిండి, వేప పిండి, ఎండిన నల్ల మిరియాల ఆకులను మూల ఎరువుగా జోడించవచ్చు. ప్రతి 3-4 రోజులకు మొక్కలకు నీరు పెట్టండి. వేసవి అయితే ప్రతిరోజూ నీరు పెట్టడం మంచిది.

SBI Insurance Policy: గోల్డెన్ ఛాన్స్.. ఏడాదికి రూ.3,000 కడితే చాలు రూ.60 లక్షల ప్రమాద బీమా.. ఎలాంటి వాటికి వర్తిస్తుందంటే..

వాణిజ్యపరంగా ఓక్రా సాగు చేయడం వల్ల భారీ ఆర్థిక లాభాలు పొందవచ్చు. ఎకరానికి దాదాపు రూ. 25,000 -- 35,000 ఖర్చవుతుంది. సరిగ్గా నిర్వహిస్తే ఒక హెక్టారులో 60-100 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. మార్కెట్లలో సగటు ధర కిలోకు రూ.35-50 వరకు ఉంటుంది. ఆఫ్-సీజన్లలో ఇది రూ.80 వరకు పెరగవచ్చు. దీని ప్రకారం, అన్ని ఖర్చుల తర్వాత 3-4 నెలల్లో ఒక హెక్టారు నుండి రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు లాభం ఆశించవచ్చు. అదనంగా ప్రభుత్వ ప్రయోజనాలు, సబ్సిడీలను పొందవచ్చు.

# సంక్షోభ సమయంలో మరోసారి భారతదేశానికి రక్షకుడిగా నిలిచిన రష్యా.. కష్టాలు తీరినట్లే..!

భారతదేశానికి రక్షకుడిగా నిలిచిన రష్యా.. కష్టాలు తీరినట్లే..!

యుద్ధం ఉద్రిక్తతల నేపథ్యంలో హార్ముజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలోకి తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌కు చమురు సరఫరాలను అడ్డుకుంది. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరగవచ్చన్న వార్తలు ఊపందుకున్నాయి. ఇది భారతదేశం - చైనా వంటి దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, రష్యా ఎప్పటిలాగే, ఈ సంక్షోభ సమయంలో భారతదేశానికి మరోసారి మద్దతు ఇవ్వడానికి రక్షకుడిగా ముందుకు వచ్చింది. యుద్ధం ఉద్రిక్తతల నేపథ్యంలో హార్ముజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలోకి తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌కు చమురు సరఫరాలను అడ్డుకుంది. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరగవచ్చన్న వార్తలు ఊపందుకున్నాయి. ఇది భారతదేశం -- చైనా వంటి దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, రష్యా ఎప్పటిలాగే, ఈ సంక్షోభ సమయంలో భారతదేశానికి మరోసారి మద్దతు ఇవ్వడానికి రక్షకుడిగా ముందుకు వచ్చింది. ఇంటర్‌ఫ్యాక్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం, రష్యా ఉప ప్రధాన మంత్రి అలెగ్జాండర్ నోవాక్ బుధవారం (మార్చి 04) కీలక ప్రకటన చేశారు. చైనా, భారతదేశాలకు చమురు సరఫరాలను పెంచడానికి రష్యా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హార్ముజ్ జలసంధిలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇది ??ఒక బఫర్‌గా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెలలో భారతదేశానికి అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. సౌదీ అరేబియా రికార్డు స్థాయిలో ఎగుమతులతో అంతరాన్ని తగ్గించింది. ఫిబ్రవరిలో రష్యన్ దిగుమతులు 1 ఎఎం కంటే కొంచెం ఎక్కువగా ఉన్నాయని, జనవరిలో ఇది 1.1 ఎఎం నుండి తగ్గిందని ఖజూశ్రీవతీ డేటా చూపించింది. అయితే సౌదీ అరేబియా వాల్యూమ్‌లను నెలవారీగా దాదాపు 30% పెంచి 1 ఎఎం కంటే ఎక్కువగా చేసింది. ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ రవాణాకు కీలకమైన ఈ




వ్యూహాత్మక జలమార్గంపై ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) పూర్తి నియంత్రణను ప్రకటించడంతో రష్యా నుంచి ఈ ప్రకటన వచ్చింది. "ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి ఇస్లామిక్ రిపబ్లిక్ నావికాదళం పూర్తి నియంత్రణలో ఉంది" అని గార్డ్స్ నేవీ అధికారి మొహమ్మద్ అక్బర్జాదే FRS వార్తా సంస్థతో చెప్పారు. ఈ మార్గాన్ని దాటడానికి ప్రయత్నించే నౌకలు క్షిపణులు, విచ్చలవిడి డ్రోన్‌ల వంటి ముప్పును ఎదుర్కొంటాయని హెచ్చరించారు. ఈ పరిణామం మంగళవారం (మార్చి 03) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన తర్వాత జరిగింది. అమెరికా నావికాదళం కారిడార్ గుండా చమురు ట్యాంకర్లకు రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉందని, పెరుగుతున్న శత్రుత్వాల మధ్య నావిగేషన్ స్వేచ్ఛను కాపాడుకోవడానికి వాషింగ్టన్ నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. భారతదేశం ముడి దిగుమతుల్లో రోజుకు దాదాపు 252.7 మిలియన్ బ్యారెళ్లు (ఎఎం) హార్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ప్రధానంగా ఇరాక్, సౌదీ అరేబియా, ఖూాజు, కువైట్ నుండి వస్తుంది. ఈ ప్రాంతంలో జరుగుతున్న సైనిక దాడులు కార్గో తరలింపునకు అంతరాయం కలిగించాయి. భారతీయ శుద్ధి కర్మాగారాలు ప్రత్యామ్నాయ వనరులను వెతకవలసి వచ్చింది.

# ఇదేంది మావ సీన్ రివర్స్ అయ్యింది.. ఈమె ప్లాన్ అట్టర్‌ప్లాప్.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి..!




ఈమె ప్లాన్ అట్టర్‌ప్లాప్.. అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. ఇదేంది మావ సీన్ రివర్స్ అయ్యింది! ఈ మహిళ ప్లాన్ మామూలుగా లేదుగా. అనుకున్నది ఒక్కటి.. అయ్యిందొక్కటి. ఈమె చేసిన ప్లాన్ అట్టర్ ప్లాప్ అయ్యింది. చివరకు ఉత్తపుణ్యాన రూ.50 లక్షలు బొక్కపడింది. ఏకంగా ఆదాయపు పన్ను శాఖనే బురిడి కొట్టించాలనుకుంది. పాపం చివరకు ఏమైందో తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు చాలా చురుగ్గా ఉంది. ప్రతి ఒక్క వ్యక్తి ఆర్థిక వ్యవహారాలపై కన్నేసి ఉంచుతుంది. ఇటీవల కాలం నుంచి పన్ను ఎగవేతదారుల సంఖ్య పెరిగిపోవడం, నల్లధనం పెరుగుతుండటంతో మరింత అప్రమత్తమైపోయింది. దీంతో వీటిని గుర్తించడంలో చాలా అప్రమత్తంగా ఉంది. ఆదాయం లేదా లావాదేవీలలో అసాధారణ పెరుగుదల ఉంటే, అది త్వరలోనే దాని దృష్టికి వస్తుంది. వారిని గుర్తించడానికి ఈ శాఖ ాూ× వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. ఇటీవల ఒక మహిళ బీమా ప్రీమియంలు చెల్లించడానికి తన ప్రకటించిన ఆదాయం కంటే పది రెట్లు ఎక్కువ మొత్తాన్ని ఉపయోగించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇది ఐటీ శాఖ దృష్టిని ఆకర్షించింది. కోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. ఇది ప్రతి ఒక్కరూ నేర్చుకోవలసిన పాఠం కావచ్చు. ప్రతిభ అనే మహిళ ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి తన ఐటీఆర్‌లో తన వార్షిక ఆదాయం రూ.4.81 లక్షలుగా ప్రకటించారు. అయితే ఆమె ఆ సంవత్సరం రూ.50 లక్షల బీమా ప్రీమియం చెల్లించింది. ఇది రెవెన్యూ శాఖ దృష్టికి వచ్చింది. ప్రకటించిన ఆదాయం 4.81 రూపాయలుగా ఉన్నప్పుడు బీమా ప్రీమియం చెల్లించడానికి రూ.50 లక్షలు ఎక్కడి నుండి వచ్చాయనే దానిపై ఐటీ శాఖ అనుమానం వ్యక్తం చేసింది. ఆ డబ్బు మూలాన్ని సరిగ్గా వివరించనప్పుడు దానిని వివరించలేని పెట్టుబడిగా పరిగణిస్తారు. ఏదైనా ఆస్తి కొనుగోలు చేసినప్పుడు పెద్ద మొత్తంలో బీమా ప్రీమియం చెల్లించినప్పుడు, పెద్ద మొత్తంలో బ్యాంకు డిపాజిట్ చేసినప్పుడు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టినప్పుడు, పన్ను అధికారులు ఆ లావాదేవీ చేసిన వ్యక్తి ఆదాయ వివరాలను పరిశీలిస్తారు. వారు ఐటీ రిటర్న్‌లో దాఖలు చేసిన వివరాలను పరిశీలిస్తారు.

**కోర్టులో ఆ మహిళ ఇచ్చిన వివరణ ఏంటో తెలుసా?**

ఆ రూ. 50 లక్షలు ఎక్కడి నుంచి వచ్చాయన్న ప్రశ్నకు ఆ మహిళ అది తన వ్యక్తిగత డబ్బు కాదని.. తన కుటుంబానికి చెందిన హిందూ అవిభక్త కుటుంబం (ఎఖఖీ)కి చెందిన డబ్బు అని వివరించింది. తన కుటుంబానికి చెందిన ఆపిల్ తోట నుండి వచ్చే వ్యవసాయ ఆదాయం అది. అటువంటి సందర్భంలో నగదు ప్రవాహ రికార్డులు, మీాఖ లేదా సేల్ డీడ్ లేదా నిర్దిష్ట ఆదాయాన్ని చూపించే ఏవైనా ఇతర అమ్మకపు పత్రాలు ఉన్నాయా అని తనిఖీ తనిఖీ చేస్తుంది. ఈ మహిళ కేసులో కూడా దీనిని తనిఖీ చేశారు. కానీ ఎలాంటి పత్రాలను గుర్తించలేదు అంటే ఆమె కుటుంబం వద్ద రూ. 50 లక్షల ప్రీమియం చెల్లించడానికి తగినంత డబ్బు ఉందని నిరూపించడానికి ఎటువంటి పత్రం లేదు. ఆ మహిళ వివరణ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను సంతృప్తి పరచలేదు. తీర్పు ఆమెకు వ్యతిరేకంగా వచ్చింది. జరిమానాతో సహా రూ.50 లక్షల పన్నులు చెల్లించాలని ఆమెను ఆదేశించారు. మీరు దేనిలోనైనా పెద్ద మొత్తంలో డబ్బు పెట్టుబడి పెడుతున్నప్పుడు, ఆ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో సరైన డాక్యుమెంటేషన్ కలిగి ఉండటం చాలా ముఖ్యం.

# సుకన్య సమృద్ధి స్కీమ్‌లో నెలకు రూ. 1,000 పెట్టుబడి పెడితే మీకు ఎంత రాబడి వస్తుంది? ఇదిగో లెక్కలు!

సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఏదైనా పోస్టాఫీసు లేదా బ్యాంకు నుండి పొందవచ్చు. మీకు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల ఉంటే మీరు ఆమె పేరు మీద ఖాతా తెరవవచ్చు. సంవత్సరానికి కనీస పెట్టుబడి.. ప్రభుత్వం నిర్వహిస్తున్న చిన్న పొదుపు పథకాలలో సుకన్య సమృద్ధి యోజన ఒకటి. మహిళల కోసం ఉన్న కొన్ని పథకాలలో ఇది కూడా ఒకటి. చిన్న పొదుపు పథకాలలో అత్యధిక వడ్డీని అందించే పథకాలలో ఇది కూడా ఒకటి. సుకన్య సమృద్ధి యోజనలో చేసిన పెట్టుబడి మెచ్యూరిటీకి చేరుకోవడానికి కనీసం 15 సంవత్సరాలు పడుతుంది. అందుకే ఇది దీర్ఘకాలిక పెట్టుబడి కోసం రూపొందించిన పథకం.

**సుకన్య సమృద్ధి యోజనలో ఎలా పెట్టుబడి పెట్టాలి?**

సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఏదైనా పోస్టాఫీసు లేదా బ్యాంకు నుండి పొందవచ్చు. మీకు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల ఉంటే మీరు ఆమె పేరు మీద ఖాతా తెరవవచ్చు. సంవత్సరానికి కనీస పెట్టుబడి రూ. 250 మాత్రమే. గరిష్ట పెట్టుబడి సంవత్సరానికి రూ. 1.5 లక్షలకు పరిమితం. పెట్టుబడి కాలం 15 సంవత్సరాలు. అమ్మాయికి 21 సంవత్సరాలు నిండినప్పుడు ఈ పథకం మెచ్యూరిటీ అవుతుంది. ఉదాహరణకు అమ్మాయికి 1 సంవత్సరం వయస్సు వచ్చినప్పుడు మీరు ఈ ఖాతాను తెరిచి 15 సంవత్సరాలు చెల్లించాలి. ఆ తర్వాత చెల్లించాల్సిన అవసరం లేదు. అమ్మాయికి 21 సంవత్సరాలు వచ్చే వరకు ఖాతాలోని డబ్బుపై వడ్డీ చెల్లించడం కొనసాగుతుంది. 21 సంవత్సరాల వయస్సు తర్వాత, డబ్బును పూర్తిగా ఖాతా నుండి ఉపసంహరించు కోవచ్చు. అమ్మాయికి 18 ఏళ్లు నిండినప్పుడు ఆమె ప్రతి పక్షం రోజులకు ఒకసారి డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తారు. ఆమె చదువు లేదా వివాహ ఖర్చుల కోసం 50% డబ్బును ఉపసంహరించుకోవచ్చు.



**మీరు నెలకు రూ.1,000 పెట్టుబడి పెడితే ఎంత రాబడి వస్తుంది?**

మీరు మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో నెలకు రూ.1,000 జమ చేస్తే అంటే సంవత్సరానికి రూ.12,000 పెట్టుబడి పెడితే, 15 సంవత్సరాలలో మీరు చెల్లించే మొత్తం రూ.1.8 లక్షలు అవుతుంది. ప్రస్తుత 8.2% వడ్డీ రేటు కొనసాగుతుందని ఊహిస్తే 21 సంవత్సరాల తర్వాత రూ.3.74 లక్షల వడ్డీతో సహా మొత్తం రాబడి రూ.5,54,206 అవుతుంది.



# మంగళం శీను గెటప్ పై భార్య రియాక్షన్.. ఇన్నాళ్లకు బయటపెట్టిన సునీల్!

టాలీవుడ్ కామెడీ కింగ్‌గా మనందరినీ నవ్వించిన సునీల్, 'పుష్ప' సినిమాలో 'మంగళం శీను'గా కనిపించి అందరినీ భయపెట్టారు. ఆ కరుడుగట్టిన విలన్ పాత్రలో సునీల్‌ను చూసి ప్రేక్షకులు షాక్ అయ్యారు. అయితే, కేవలం ప్రేక్షకులు మాత్రమే కాదు, ఆ గెటప్‌లో ఆయన్ని చూసి ఇంట్లో వాళ్ళు గజగజ వణికిపోయారట. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన మేకోవర్ గురించి, ఆ పాత్ర కోసం తాను పడ్డ కష్టం గురించి సునీల్ పంచుకున్న ఆసక్తికరమైన విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసుకున్న దర్శకులు గాడిలో! ఇంట్లో వాళ్లని భయపెట్టిన మంగళం శీను లుక్: మంగళం శీను పాత్ర కోసం సునీల్ తీసుకున్న మేకోవర్ మామూలుగా లేదు. ఆ ఎర్రటి కళ్ళు, వింతైన హెయిర్ స్టైల్, ముఖంపై గాట్లు చూసి అందరూ నోరెళ్లబెట్టారు. సునీల్ చెబుతున్న దాని ప్రకారం.. షూటింగ్ ముగించుకుని అదే గెటప్‌తో ఇంటికి వెళ్లినప్పుడు ఆయన భార్య, పిల్లలు గుర్తుపట్టలేకపోయారట. వాళ్ళు సునీల్ నువ్వేనా అని భయపడ్డారట. ఒక కమెడియన్‌గా ఎప్పుడూ నవ్వుతూ కనిపించే వ్యక్తి, ఇంత క్రూరంగా మారిపోయేసరికి వాళ్ల ఇంట్లో వాళ్లు కూడా షాక్‌కి గురయ్యారని, ఆ గెటప్ తనని ఒక కొత్త మనిషిలా మార్చేసిందని సునీల్ చెప్పుకొచ్చారు. భర్తతో సమంత రంగుల పండుగ బన్నీ సాయం.. సుకుమార్ విజన్: ఈ పాత్ర ఇంత పవర్‌ఫుల్‌గా రావడానికి ప్రధాన కారణం దర్శకుడు సుకుమార్ విజన్ అని సునీల్ తెలిపారు. సుకుమార్ తన పాత్రను ఎలా ఉండాలని కోరుకున్నారో, అచ్చం అలాగే ప్రతి చిన్న విషయాన్ని జాగ్రత్తగా డిజైన్ చేశారట. ఇక ఆ స్లాంగ్ నేర్చుకోవడంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనకు ఎంతో సాయం చేశాడని సునీల్ గుర్తుచేసుకున్నారు. బన్నీ స్వయంగా కొన్ని డైలాగులు ఎలా చెప్పాలో వివరించేవారని, షూటింగ్ సమయంలో తనకు పూర్తి మద్దతు ఇచ్చారని చెప్పారు. ఆ పాత్ర కోసం ఎంతో శ్రమించిన ప్రతిఫలం ఇప్పుడు తనకు దక్కుతోందని సునీల్ ఆనందం వ్యక్తం చేశారు. ాశ్రీంశీ =ముం - అల్లు ఫ్యామిలీ ట్రీ సవివరంగా.. పాత్ర కోసం పడ్డ కష్టం.. ఇన్నాళ్లకు గుర్తింపు: కేవలం గెటప్ మాత్రమే కాదు, ఆ పాత్రలో ఉన్న మేనరిజమ్స్ కోసం సునీల్ గంటల తరబడి ప్రాక్టీస్ చేశారట. రిచ్ విలన్గా బాడీ లో ఎక్కువ మూమెంట్స్ వుండవు కేవలం కళ్ళు ద్వారా విలనిజం పండించాలి.ఇక కామెడీని పక్కన పెట్టి, ఒక సీరియస్ విలన్‌గా తనని తాను మల్చుకోవడం అంత సులభం కాదని ఆయన అన్నారు. షూటింగ్‌లో ఎక్కువ సేపు ఆ మేకప్‌తో ఉండటం చాలా కష్టంగా అనిపించినా, స్క్రీన్ మీద తనని తాను చూసుకున్నప్పుడు ఆ కష్టమంతా మర్చిపోయానని తెలిపారు. నేడు సౌత్ సినిమాల్లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా సునీల్‌కు విలన్ పాత్రల కోసం వరుస ఆఫర్లు వస్తుండటం విశేషం. ఇక పుష్ప సినిమాలో మంగళం శీను పాత్ర కేవలం సునీల్ మాత్రమే చేయగలడు అనేలా ఫాన్స్ ఆ క్యారెక్టర్ ను ఆదరించారు.

# సరస్వతి సక్సెస్.. మరింత మందికి మార్గదర్శకం అయ్యేనా?

గతంలో విజయనిర్మల లాంటి అరుదైన వ్యక్తిత్వం ఉన్నవారు మాత్రమే భారీ స్థాయిలో సినిమాలు తెరకెక్కించి గిన్నిస్ రికార్డు సృష్టించారు.



టాలీవుడ్‌లో మహిళా దర్శకుల సంఖ్య ఇప్పటికీ చాలా లిమిటెడ్ మాత్రమే. హీరోయిన్లుగా స్టార్‌డమ్ అందుకున్నవారు చాలామందే ఉన్నా, కెమెరా వెనుక మెగాఫోన్ పట్టే వాళ్లు మాత్రం రేర్. అలాంటి పరిస్థితుల్లో నటి నుంచి దర్శకురాలిగా మారిన వరలక్ష్మి శరత్ కుమార్ వేస్తున్న అడుగు ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. ఆమె దర్శకత్వంలో రూపొందిన సరస్వతి రిలీజ్ కు సిద్ధమవుతుండగా, ఒక ప్రశ్న సహజంగానే వినిపిస్తోంది. అదే వరలక్ష్మిని చూసైనా మరింత మంది మహిళలు డైరెక్షన్ వైపు అడుగేస్తారా? అని. భవిష్యత్ ను అలా ప్లాన్ చేస్తే ఆటం బాంబే! గిన్నిస్ రికార్డు సృష్టించిన విజయ నిర్మల గతంలో విజయనిర్మల లాంటి అరుదైన వ్యక్తిత్వం ఉన్నవారు మాత్రమే భారీ స్థాయిలో సినిమాలు తెరకెక్కించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఆమె తర్వాత మహిళా దర్శకుల ప్రవాహం పెరుగుతుందని ఆశించినా, అది పెద్దగా మారలేదు. మధ్యలో కొంతమంది ప్రయత్నాలు చేసినట్టు కనిపించినా, నిరంతరంగా కొనసాగిన ఉద్యమంలా మారలేదు. ఇదే నేపథ్యంలో వరలక్ష్మి తీసుకున్న నిర్ణయం ఒక ధైర్యవంతమైన ప్రయోగంగా భావించవచ్చు. బన్నీ..మహేష్ లలో ఎవరు సేవియర్! సాహసం చేస్తున్న వరలక్ష్మి వరలక్ష్మి ఇప్పటికే నటిగా బలమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అలాంటి సమయంలో కమర్షియల్ సేఫ్ జోన్‌లోనే కొనసాగకుండా, కథ చెప్పే బాధ్యత తీసుకోవడం సాహసమే. అది కూడా హీరో ఓరియెంటెడ్ స్క్రీన్ ప్లే కు బదులుగా కథానాయకత్వాన్ని పాత్రలకు అప్పగించడం ఇండస్ట్రీలో కొత్త చర్చకు దారి తీసింది. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇదంతా సినిమా సక్సెస్‌పై ఆధారపడి ఉంటుంది. సరస్వతి మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్ ను అందుకుంటే, అది కేవలం ఒక సినిమా సక్సెస్ కాదు, మహిళా డైరెక్టర్ల పట్ల ఉన్న అన్ని డౌట్స్ కు సమాధానాలు ఇచ్చినట్టు అవుతుంది. ఈ సినిమా సక్సెస్ అయితే, మరొకరికి ధైర్యాన్నిస్తుంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో కథల వైవిధ్యం పెరుగుతున్న నేపథ్యంలో, మహిళా దృక్కోణం కూడా అవసరమనే చర్చ బలపడుతోంది. అలాంటి సమయంలో వరలక్ష్మి ప్రయత్నం సక్సెస్ అయితే, నటీమణులు గానీ, రచయిత్రులు గా ఉన్న మరికొందరు క్రియేటివ్ మహిళలు కానీ దర్శకత్వం వైపు చూసే అవకాశముంది. సరస్వతి మూవీ రిజల్ట్ ఏదైనా కావొచ్చు, కానీ వరలక్ష్మి వేసిన ఈ అడుగు, టాలీవుడ్‌లో మహిళా డైరెక్టర్ల

# భవిష్యత్ ను అలా ప్లాన్ చేస్తే ఆటం బాంబే!



కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శిష్యురాలిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై చోటు చేసుకున్న ఓ ఘటనతో ఎంతో ఫేమస్ అయింది. ఆ ఘటన ఆమె జీవితాన్నే మార్చేసింది. అప్పటి వరకూ జానీ మాస్టార్ కు అసిస్టెంట్ గా పనిచేసిన శ్రష్టి మాస్టర్ అయిపోయింది. కొరియోగ్రాపర్ గా తనని తాను ప్రూవ్ చేసుకునే అవకాశం వచ్చింది. -పుష్ప-, -జైలర్-, -గేమ్ ఛేంజర్-,-విక్రాంత్ రోణ-, -మావీరన్- లాంటి సినిమాల్లో కొన్ని పాటలకు కొరియోగ్రఫీ చేసింది. బన్నీ..మహేష్ లలో ఎవరు సేవియర్! ాాంజవతీఅంవఎవత్ శ్రష్టి ప్రతిభావంతు రాలే. ఎంతో ట్యాలెంట్ ఉన్నా? బయట పడటానికి సమయం పడుతుంది? అన్నట్లు ఆమె ప్రతిభ ఓ ఘటనతో వెలుగు లోకివచ్చింది. అప్పటి నుంచి నేరుగా తానే సినిమాలకు కొరియోగ్రఫీ చేస్తోంది. చాలా మంది దర్శకులు పిలిచి మరీ ఛాన్సులిస్తున్నారు. హీరోలు కూడా ఆమె పట్ల సానుకూలంగా ఉంటున్నారు. ఒకటి రెండు పాటలు ఇచ్చి పరిశ్రమలో ప్రోత్సహిస్తున్నారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కూడా ఫాలోయింగ్ రెట్టింపు అయింది. శ్రష్టి వీడియోలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. యూ ట్యూబ్ షాట్స్ తోనూ అలరిస్తోంది. ాశ్రీంశీ =ముం - ముప్పైట దాడి అయినా తగ్గని దళపతి! అలాగే ఓ సినిమాలో కూడా లీడ్ రోల్ పోషించింది. కానీ ఆ సినిమా గురించి పెద్దగా ఎవరికీ తెలియదు. తాజాగా -ధర్మస్థల నియోజక వర్గం- అనే సినిమాలో శ్రష్టి -న్యాయం చేయరా దేవుడా- అంటూ ఓ ప్రత్యేక గీతంలో నటిస్తోంది. అంటే పాటలో నటించడం. ఈ అమ్మడు ఇంత వరకూ హీరోయిన్లకు ఐటం పాటలు కంపోజ్ చేయడం మినహా తానే ఐటం గాళ్ గా మారలేదు. ధర్మస్థల నియోజక వర్గం సినిమాలో అవకాశం రావడంతో ఛాన్స్ తీసుకుంది. ఐటం భామగా శ్రష్టి వర్మ అన్ని రకాలుగా అర్హురాలే. అందం, అభినయం తో ఐటం భామగా పక్కాగా యాప్ట్ అవుతుంది. ాశ్రీంశీ =ముం - ఒకే రోజు 9 సినిమాలు... బరిలో ప్రభాస్ కూడా! ఈ నేపథ్యంలో అమ్మడు భవిష్యత్ ను ఐటం భామగా ప్లాన్ చేసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శ్రష్టి వర్మకున్న డాన్సింగ్ స్కిల్స్ కు, ఛరిష్మాకు చాలా ఈజీగా నర్తకిగా కనెక్ట్ అవుతుంది. ఒక్క స్టార్ హీరో సినిమాలో అవకాశం వచ్చిందంటే? రాత్రికి రాత్రే రాత మారిపోతుంది. అసలే ఐటం భామల కోసం ప్రతీసారి ముంబై భామలపై ఆధారపడాల్సి వస్తోంది. శ్రష్టి లాంటి వారు సక్సెస్ అయితే? ముంబై బాట పట్టాల్సిన అవసరం తగ్గుతుంది. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 లో శ్రష్టి వర్మ ఒక కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. డైనమిక్ పర్సనాలిటీ , డ్యాన్స్ నైపుణ్యంతో హౌస్‌లో సందడి చేసింది.

# బన్నీ..మహేష్ లలో ఎవరు సేవియర్!



బన్నీ- మహేష్ నటిస్తోన్న చిత్రాలు పాన్ వరల్డ్ లో రిలీజ్ రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. బన్నీ కథానయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 22వ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందకు రానుంది. కానీ ఏ తేదీన రిలీజ్ అవుతుంది అన్నది ప్రత్యేకంగా ప్రకటించలేదు. కానీ మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరెక్కుతోన్న 'వారణాసి' మాత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ అవుతుంది. అధికారికంగా ప్రకటించిన తేదీ ఇది. మొత్తం 120 దేశాల్లో వారణాసి రిలీజ్ అవుతుంది. ఓ భారతీయ చిత్రం ఇన్ని దేశాల్లో రిలీజ్ అవ్వడం అన్నది ఇదే తొలిసారి. భవిష్యత్ ను అలా ప్లాన్ చేస్తే ఆటం బాంబే! ాాంజవతీఅంవఎవత్ ఇంత వరకూ ఏ ఇండియన్ సినిమా గ్లోబల్ స్థాయిలో ఈ రేంజ్ లో రిలీజ్ అవ్వలేదు. ఈ రకంగా 'వారణాసి' ఓ రికార్డు సృష్టించింది. ఈసినిమాకు ధీటుగా బన్నీ 22వ చిత్రాన్ని కూడా రిలీజ్ చేయాలని దర్శకుడు అట్లీ ప్లాన్ చేస్తున్నాడు. తాను ఎంచుకున్న కథాంశం యూనిక్ గా ఉండటంతో? గ్లోబల్ స్థాయిలో చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. అయితే ఇక్కడ సేవియర్ మహేష్ అవుతాడా? బన్నీ అవుతాడా? అన్నది కూడా అంతే ఆసక్తికరం. మహేష్ సినిమానే ముందుగా రిలీజ్ అయితే అతడే బన్నీకి సేవియర్ గా నిలుస్తాడు. ఎందుకంటే 120 దేశాల్లో 'వారణాసి' రిలీజ్ అనంతరం ఫలితాల్లో ఏమాత్రం తేడాలు జరిగినా బన్నీ -అట్లీ అలెర్ట్ అవ్వడానికి అవకాశం చేతుల్లో ఉంటుంది. ాశ్రీంశీ =ముం - ముప్పైట దాడి అయినా తగ్గని దళపతి! 'వారణాసి' రిలీజ్ విషయంలో జరిగిన తప్పిదాలను బన్నీ సినిమా చేయకుండా ముందే జాగ్రత్త పడే అవకాశం చేతిలో ఉంటుంది. ప్రోడక్ట్ చేతుల్లో ఉన్నంత సేపు ఎలాంటి జాగ్రత్తలైనా తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. కలెక్షన్స్ తక్కువగా ఉన్న చోట రిలీజ్ అపోచ్చు. అలా కాకుండా ఒక్కసారి చేతులు దాటిందంటే? చేసేదేమీ ఉండదు. జరిగేది చూస్తూ ఉండటమే. ఎందుకంటే పాన్ వరల్డ్ రిలీజ్ అన్నది టాలీవుడ్ కు ఇదే కొత్త అనుభవం. గతంలో తెలుగు సినిమాలు విదేశాల్లో రిలీజ్ అయినా చాలా లిమిటెడ్ గా రిలీజ్ అన్నది జరిగింది. ఒకే రోజు 9 సినిమాలు... బరిలో ప్రభాస్ కూడా! 100 దేశాల్లో ఏ సినిమా రిలీజ్ అవ్వలేదు. అదే బన్నీ సినిమా -వారణాసి- కంటే ముందే రిలీజ్ అయితే మహేష్ కు సేవియర్ గా బన్నీ అవుతాడు. రాజమౌళి బన్నీ సినిమా తప్పిదాలు చెక్ చేసుకుని 'వారణాసి'ని వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తారు. అలా చూసుకుంటే రాజమౌళి ముందే కూసినట్లు అయింది. వారణాసి రిజల్ట్ చూసుకుని బన్నీ సినిమా రిలీజ్ చేయోచ్చు. ఇప్పుడా అవకాశం బన్నీ చేతుల్లో ఉంది. కానీ -వారణాసి- కంటే ముందుగా బన్నీ రిలీజ్ అనుకుంటే? గనుక అది మహేష్ కి లక్కీగా కలిసొస్తుంది. కానీ ప్రస్తుతానికి సేఫ్ జోన్ బన్నీ ఉన్నాడు.

# ఎవరు ఈ కొత్త టెన్నిస్ బంతుల పాప!



టెన్నిస్ కోర్టులో బంతితో ఆటలాడుతూ కంటికి కునుకు పట్టనివ్వని ట్రీటిస్తోంది.. ఈ బ్యూటీ బోల్డ్ గా కర్లీ హెయిర్‌తో ఇస్తున్న ఫోజులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. నాకేదో తెలిసినట్టుగా నటించడానికి ప్రయత్నిస్తున్నాను! అంటూ ఈ కర్లీ టెన్నిస్ బంతుల పాప పోస్ట్ చేసిన వీడియో వైరల్ గా దూసుకెళుతోంది. ఇంతకీ ఎవరు ఈ టెన్నిస్ బంతుల పాప? ఈ బ్యూటీ పేరు ఐషా శర్మ. బాలీవుడ్ ప్రముఖ నటి నేహా శర్మ సోదరి. మోడలింగ్ రంగం నుండి వచ్చిన ఐషా శర్మ 2018లో జాన్ అబ్రహం సరసన -సత్యమేవ జయతే- సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా.. ఐషా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

ఆటలు సరే.. సినిమాలు ఎప్పుడు?

ఐషా శర్మ తన సోషల్ మీడియాలో నిత్యం జిమ్ వీడియోలు, గ్లామరస్ ఫోటోషూట్స్, ఫిట్‌నెస్ టిప్స్‌తో యాక్టివ్‌గా ఉంటుంది. అయితే సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటోంది. ఐషా చివరిగా 2022లో తన సోదరితో కలిసి -షైనింగ్ విత్ ది శర్మస్- అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. కానీ ఇటీవల సినిమాలేవీ లేవ్.

జాన్ అబ్రహంతో -సత్యమేవ జయతే- సీక్వెల్?

-సత్యమేవ జయతే- సినిమాకు ఇప్పటికే సీక్వెల్ -సత్యమేవ జయతే 2- (2021) వచ్చింది. కానీ అందులో జాన్ అబ్రహం సరసన ఐషా శర్మకు బదులుగా దివ్యా ఖోస్లా కుమార్ నటించింది. ప్రస్తుతం దీనికి సంబంధించి మరో సీక్వెల్ వచ్చే అవకాశాల గురించి అధికారిక సమాచారం ఏదీ లేదు.

అవకాశాలు రావడం లేదా? అయితే ఎందుకు?

ఐషా శర్మకు అవకాశాలు రావడం లేదని చెప్పలేం. ఈ బ్యూటీ కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, మంచి కంటెంట్ ఉన్న కథల కోసం ఎదురుచూస్తోంది. ఈ లోపు పలు మ్యూజిక్ వీడియోలలో (ఆయుష్ శర్మతో కలిసి -తేరా హోకే నాచ్దా ఫిరా-) కనిపిస్తూనే ఉంది.

ఐషా శర్మ నెక్స్ట్ ఏంటి?

ప్రస్తుత సమాచారం ప్రకారం.. 2026లో ఆమె నటించే సినిమాల గురించి ఇంకా అధికారిక ప్రకటనలు రాలేదు. కానీ సాధ్యమనంత త్వరలో ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ కోసం ఒక వెబ్ సిరీస్‌లో నటించబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. అప్పటివరకు ఈ బోలి బ్యూటీ తన గ్లామరస్ ఇన్ స్టా రీల్స్‌తో అభిమానులను అలరిస్తూనే ఉంటుంది.

# ఒకే రోజు 9 సినిమాలు... బరిలో ప్రభాస్ కూడా!




తెలుగు సినిమా పరిశ్రమ నుంచి ఫిబ్రవరి, మార్చి నెలల్లో పెద్ద సినిమాలు చాలా తక్కువగా వస్తాయి. పరీక్షల సీజన్ కావడంతో ఈ రెండు నెలలు కూడా పెద్ద సినిమాల సందడి కనిపించదు. ఎవరైనా ధైర్యం చేసి, తప్పని పరిస్థితుల్లో తప్ప విడుదల చేసే పరిస్థితి లేదు. చిన్న సినిమాలు మాత్రం వరుసగా వస్తూనే ఉంటాయి. గడిచిన నాలుగు.. ఐదు ఏళ్లుగా ఈ అన్ సీజన్‌లో ఎక్కువగా చిన్న సినిమాలు రావడం మనం చూస్తూ ఉన్నాం. గత వారం పలు సినిమాలు విడుదల అయ్యాయి. ఇక ఈ వారం సైతం బాక్సాఫీస్ వద్ద వార్ కి పలు సినిమాలు రెడీగా ఉన్నాయి. మూడు నాలుగు కాకుండా ఏకంగా 9 సినిమాలు ఈ శుక్రవారం ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు రంగంలోకి దిగబోతున్నాయి. ఆ 9 సినిమాల్లో ఒకటి ప్రభాస్ మూవీ కూడా ఉండటం విశేషం. ప్రభాస్ 'మున్నా' సినిమాను ఈ శుక్రవారం రీ రిలీజ్ చేస్తున్నట్లుగా గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రభాస్ ఫ్యాన్స్ మున్న రీ రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భవిష్యత్ ను అలా ప్లాన్ చేస్తే ఆటం బాంబే! ాాంజవతీఅంవఎవత్ మున్న రీ రిలీజ్‌తో ప్రభాస్ ఫ్యాన్స్... ప్రభాస్ మున్న సినిమా రీ రిలీజ్ కాకుండా ఇంకా 8 సినిమాలు విడుదల కాబోతున్నాయి. శివాజీ ముఖ్య పాత్రలో నటించి, నిర్మించిన 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమా విడుదల కాబోతుంది. ఈ సినిమాలో శివాజీకి జోడీగా లయ నటించడంతో హిట్ ఖాయం అనే ప్రచారం జరుగుతోంది. వీరిద్దరిది హిట్ పెయిర్‌గా గుర్తింపు ఉంది. అందుకే ఈ సినిమాపై అంచనాలు మొదటి నుంచి పెరుగుతూ వచ్చాయి. శివాజీ ఈ మధ్య కాలంలో మంచి రైజింగ్‌లో ఉన్నాడు. ఆయన నటించిన కోర్ట్, దండోరా మరికొన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా ఈ సినిమా పై సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. మరి అంచనాలను అందుకునేలా ఈ సినిమా ఉంటుందా అనేది మార్చి 6న విడుదలైన తర్వాత తేలిపోనుంది. బన్నీ..మహేష్ లలో ఎవరు సేవియర్! శివాజీ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాతో... 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాతో పాటు వరలక్ష్మి శరత్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'సరస్వతి' సినిమా విడుదల కాబోతుంది. ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్, ప్రకాష్ రాజ్, ప్రియమణి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమా కోసం వరలక్ష్మి చాలా ప్రచారం చేశారు. సినిమా అనౌన్స్‌మెంట్ మొదలుకుని పలు విషయాలను చాలా క్రియేటివ్‌గా పబ్లిసిటీ చేయడం ద్వారా సరస్వతి సినిమాలో మ్యాటర్ ఏమైనా ఉండి ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను థియేటర్‌లో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపించే అవకాశాలు ఉన్నాయి. నటిగా తనను తాను నిరూపించుకున్న వరలక్ష్మి శరత్ కుమార్ ఈ సినిమాతో దర్శకురాలిగా సక్సెస్ అవుతుందా అనేది చూడాలి. చాలా అరుదుగా మాత్రమే నటిగా నటిస్తూ, దర్శకత్వం వైపు వెళ్లిన వారిని చూశాం. మరి ఈ సినిమాతో వరలక్ష్మి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి. ాశ్రీంశీ =ముం - ముప్పైట దాడి అయినా తగ్గని దళపతి! మృత్యుంజయ సినిమాతో శ్రీవిష్ణు... గత వారం విష్ణు విన్యాసం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హీరో శ్రీవిష్ణు ఈ వారం 'మృత్యుంజయ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గత వారమే ఈ సినిమా విడుదల కావాల్సి ఉన్నా కూడా విష్ణు విన్యాసం సినిమా కారణంగా ఆలస్యం అయింది. శ్రీవిష్ణు సినిమా అనగానే ప్రేక్షకుల్లో ఆసక్తి మొదలవుతుంది. కచ్చితంగా ఈ సినిమాలో కూడా అలాంటి మంచి ఎలిమెంట్స్ ఉంటాయని, విష్ణు సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఈ సినిమాను ఇష్టపడుతారు అంటూ మేకర్స్ చెబుతున్నారు. ఇవే కాకుండా ఇంకా మెన్షన్ హౌస్ మల్లేష్, విధాత, చేష్మరాజా సెల్ఫీ రాణి, మిషన్ సి 1000, కాన్(డబ్బింగ్) సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. పెద్ద సినిమాలు ఏమీ లేకపోవడం వల్ల ఈ సినిమాలకు థియేటర్ల సమస్య ఉండక పోవచ్చు. పాజిటివ్ టాక్ దక్కించుకున్న సినిమాలకు మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. మరి ఇన్ని సినిమాల్లో ఏ సినిమాలు ఈ వారం బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలుస్తాయి అనేది చూడాలి.

# అప్పుడు పుష్ప 2.. ఇప్పుడు ఉస్తాద్.. సేమ్ సీన్?




అప్పుడు పుష్ప 2.. ఇప్పుడు ఉస్తాద్.. మ్యూజిక్ విషయంలో మళ్లీ సేమ్ సీన్ రిపీట్ అవుతుందా? టాలీవుడ్ లో ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఒక స్టార్ సినిమాకు ఇద్దరు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లు పనిచేయడం కొత్తేం కాదు. కానీ వరుసగా అలాంటి మార్పులు చోటు చేసుకోవడం మాత్రం ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అసలేం జరిగిందంటే? ముందుగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2: ది రూల్ విషయంలో ఇదే పరిస్థితి కనిపించింది. ఆ చిత్రానికి మొదటి నుంచి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా, చివరి దశలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం తమన్ ను తీసుకున్నట్లు టాక్ వినిపించింది. టైమ్ లిమిట్, భారీ యాక్షన్ ఎలివేషన్స్ కారణంగా రీరికార్డింగ్ ను వేగంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం జరిగింది. సుకుమార్ మనసులో కపూర్ వారసురాలా? అయితే క్లైమాక్స్ సహా కీలక భాగాలకు డీఎస్పీనే పని చేశారని కూడా సమాచారం బయటకు వచ్చింది. అప్పట్లో ఆ విషయం చర్చనీయాంశమైంది. ఇప్పుడు అలాంటి పరిస్థితి మళ్లీ పవర్ స్టార్ సినిమాకు రిపీట్ అవుతుందనే ప్రచారం తాజాగా మొదలైంది. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రానికి తొలుత డీఎస్పీనే మ్యూజిక్ డైరెక్టర్ గా ప్రకటించారు. పాటల పనులు కూడా దాదాపు పూర్తయ్యాయి. కానీ తాజాగా సినిమాలోని మాస్ సీన్లు, ఎలివేషన్లు, యాక్షన్ బ్లాక్స్ కు అదిరిపోయే బీజీఎం కోసం తమన్ రంగంలోకి దింపుతున్నారని టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ నటించిన గత సినిమాలకు తమన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మంచి రిజల్ట్స్ అందించింది. ముఖ్యంగా వకీల్ సాబ్, భీమ్లా నాయక్ చిత్రాలకు గాను ఆయన వర్క్ సూపర్ మూడ్ క్రియేట్ చేసింది. అందుకే ఉస్తాద్ సినిమాకు అదే ఎనర్జీ రావాలని మేకర్స్ భావిస్తున్నారని టాక్. గ్రేట్ డ మీట్.. స్పెషల్ అట్రాక్షన్ గా విరోష్ జంట! అదే సమయంలో ఉస్తాద్ భగత్ సాంగ్ ముందు హరీష్ శంకర్.. పవన్ కు ఇచ్చిన హిట్ గబ్బర్ సింగ్ మూవీ అందరికీ గుర్తుకొస్తోంది. దీంతో అభిమానుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా రిలీజ్ డేట్ విషయంలో కూడా కీలక మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కన్నడ స్టార్ యష్ నటించిన టాక్సిక్ వాయిదా పడడంతో ఖాళీ అయిన స్లాట్ ను ఉస్తాద్ భగత్ సింగ్ వినియోగించుకునే అవకాశం కనిపిస్తోంది. ముందుగా అనుకున్న తేదీకి బదులుగా త్వరగా రిలీజ్ చేయాలనే ఆలోచనతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్పీడప్ చేశారు. అందులో భాగంగానే బీజీఎం పనులను ఫాస్ట్ ట్రాక్ లో పూర్తి చేయడానికి తమన్ ఎంట్రీ ఇచ్చాడని సమాచారం. మొత్తానికి పాటలు డీఎస్పీ, బీజీఎం తమన్.. ఇలా డబుల్ మ్యూజిక్ స్ట్రాటజీ మేకర్స్ ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది. కమర్షియల్ మాస్ సినిమాల్లో మ్యూజిక్ కీలకం కావడంతో రిస్క్ తీసుకోవడం కన్నా ఇద్దరి టాలెంట్ ను వాడుకోవాలనే ప్లాన్ మేకర్స్ ది అని కొందరు అంటున్నారు. మరికొందరు మాత్రం డీఎస్పీ విషయంలోనే ఎందుకు ఇలా అని క్వశ్చన్ చేస్తున్నారు. మొత్తానికి అసలు విషయమేమిటో మేకర్స్ కే తెలియాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com